నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం | జూన్ 15, 2024 | www.navatelangana.com

ఎన్ఎంఎం స్కాలర్‌షిప్‌కు జెడ్పీ స్కూల్ విద్యార్థినుల ఎంపిక

నవతెలంగాణ-నర్సంపేట

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షల్లో నర్సంపేట జిల్లా ప్రజాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులిద్దరు ప్రతిభ కనపర్చినట్లు ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతరావు తెలిపారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో స్కాలర్‌షిప్‌కు ఎంపికైన 8వ తరగతి విద్యార్థులు మేరి హెబ్సిబా, పోలుదాసరి సిరివెన్నెలకు పుష్పగుచ్ఛం అందజేసి మెమోంటోతో అభినందించారు.ఈ సందర్భంగా హెచ్ఎం కాంతరావు మాట్లాడుతూ 2023 డిసెంబర్‌లో నిర్వహించిన ఎన్ఎంఎం స్కాలర్‌షిప్ ఆన్‌లైన్ పరీక్షలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ పరీక్షల్లో విద్యార్థులు ఇద్దరు ప్రతిభ



కనపర్చారన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రతి నెల రూ.1000 చొప్పున సంవత్సరానికి 12వేలు అందజేస్తుందని, ఇంటర్మీడియేట్ చదువుల వరకు స్కాలర్‌షిప్ రూపంలో బ్యాంకు ఖాతాలో నేరుగా జమచేస్తుందని చెప్పారు.ఈ స్కాలర్‌షిప్ పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు ఇద్దరు ప్రతిభను చాటుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని పరీక్షల్లో ఉత్తమ మార్కులను సాధించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీ.అరుణకుమారి, రాజేష్, శౌరి అసతిన, రాణి, సురేష్ కుమార్, రాజమౌళి, రాధిక, రమేష్, స్వరూప, సుజాత, రవి, రవీందర్, రవీందర్ రెడ్డి, భాస్కర్, పీడీ స్వామి, మల్లయ్య, పద్మ, నిర్మల, క్రిష్ణయ్య, బి.శ్రీనివాసరావు, ఎండీ.షాహానజ్, తల్లిదండ్రులు సుమన్, ప్రవీణ్ కుమార్‌రెడ్డి కన్నయ్య పాల్గొన్నారు.

కూరగాయల సాగుకు సబ్సిడీల ఎత్తివేత

నేటికీ ఖరారు కాని ప్రణాళిక
రైతులకు ప్రోత్సాహమేదీ..?
మూడు నెలలు అధిక ధరలు తప్పవు..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కూరగాయల సాగుకు సంబంధించి వానాకాలం సీజన్‌లో విడుదల చేయాల్సిన ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం నేటికీ విడుదల చేయలేదు. ప్రతియేటా ఏప్రిల్, మే మాసాల్లోనే ప్రణాళికను విడుదల చేసి ఆయా జిల్లాల్లో ప్రజల అవసరాల మేరకు సాగు పెంపును ఖరారు చేయాల్సి వుండగా, జూన్ మాసం రెండోవారానికి వచ్చినా నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం గమనార్హం. 2020-21నుంచి కాయగూరలు, ఆకుకూరల సాగుకు సబ్సిడీలను ఎత్తివేశారు. దీంతో ఈ పంటలు పండించే రైతాంగానికి సహకారం కరువైంది. విత్తనాల సబ్సిడీతో పాటు డ్రిప్, పందిళ్లు, మల్చింగ్ పేపర్, ట్రెల్లిస్, ప్లాస్టిక్ క్రేట్స్‌కు సంబంధించి గతంలో 50 శాతం సబ్సిడీని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది. గత నాలుగైదేండ్లుగా ఈ సబ్సిడీలను ఎత్తివేయడంతో ఉద్యాన శాఖాధికారుల వద్దకు రైతులు రావాల్సిన పరిస్థితి లేకుండా పోయింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరుగుతుండడంతో కాయగూరలు, ఆకుకూరల సాగు తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో వరంగల్ నగరం పరిసర గ్రామాల్లో పెద్ద ఎత్తున కాయగూరలు, ఆకు కూరలు సాగయ్యేవి. భూముల ధరలకు రెక్కలు రావడంతో ఈ పంటలు సాగయ్యే భూములన్నీ రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిపోతున్నాయి. కూరగాయలు, ఆకు కూరలు ఏరోజుకారోజు అమ్మాల్సిందే.. లేదంటే అవి దెబ్బతింటాయి. దీంతో నష్టనివారణలో భాగంగానే వ్యాపారులు ధరలు నిర్ణయించడం ఆనవాయితీ. వరంగల్ నగరంలోని లక్ష్మీ పురం మార్కెట్‌లో ప్రతిరోజు 750-1000 క్వింటాళ్ల కూర గాయల వ్యాపారం జరిగితే ఇందులో సుమారు 900క్వింటాళ్ల కాయగూరలు ఇతర రాష్ట్రాల నుండి రావడం గమనార్హం.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధానంగా వరంగల్, హన్మకొండ నగర పరిసర ప్రాంతాల్లో కాయగూరలు, ఆకుకూరల సాగు అధికంగా జరుగుతుంది. ఖిలావరంగల్, దామెర, వరంగల్, గీసుగొండ, సంగెం, ఆత్మకూరు మండలాల్లో ఎక్కువగా కాయకూరలు పండిస్తారు. ఇక్కడ పండించే ఆకుకూరలు, కాయగూరలే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సరఫరా అవుతాయి. కాయగూరలు, ఆకుకూరల సాగుపై వాస్తవ గణాంకాలు ఉద్యాన శాఖ వద్దగానీ, వ్యవసాయ శాఖ వద్దగాని సరిగ్గా లేవన్నది బహిరంగ రహస్యమే. ఉద్యాన శాఖ పరిధిలో వున్న గణాంకాలకు అదనంగా 75శాతం సాగు జరుగుతుందన్న అంచనాలున్నాయని ఆ శాఖాధికారులు చెబుతున్నారు.

వాస్తవ లెక్కలు లేవు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతులు ఎన్ని ఎకరాల్లో కాయగూరలు, ఆకుకూరలను సాగు చేస్తున్నారో అసలు లెక్కలు అధికారుల వద్ద లేకపోవడం గమనార్హం. ఉద్యాన శాఖలో అధికారులు, సిబ్బంది కొరతతో సాగు వివరాలు నమోదు కావడం లేదు. వరంగల్ జిల్లాలో వానాకాలం, ఎండాకాలం సీజన్‌లో కలిపి 3,899 ఎకరాల్లో కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. వానాకాలంలో 1,823 ఎకరాలు, 2,075 ఎకరాలలో సాగు చేస్తున్నారు. ఈ జిల్లాలో వరంగల్, ఖిలా వరంగల్, సంగెం, గీసుగొండ మండలాల్లో రైతులు కాయగూరలు, ఆకుకూరలు సాగు చేస్తున్నారు. హన్మకొండ జిల్లాలో వానాకాలం, ఎండాకాలం 1,612ఎకరాల్లో కాయగూరలు, ఆకుకూరలను సాగు చేస్తున్నారు.

మార్కెట్‌లోనూ అరకొర గణాంకాలే..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మార్కెట్‌లలోనూ కూరగాయలు, ఆకుకూరల



అమ్మకాలు, కొనుగోళ్ల లావాదేవీలపై సరైన లెక్కలు లేవు. వరంగల్ నగరంలో లక్ష్మీపురం కూరగాయల మార్కెట్, హన్మకొండలోని రైతుబజార్‌లలో తప్పా కూరగాయలు, ఆకుకూరల రాబడులు, లావాదేవీలు ఎక్కడా నమోదు కావడం లేదు. కాజీపేట జూబ్లీ మార్కెట్, డీజిల్ కాలనీలో ప్రధాన రహదారిపై కూరగాయల మార్కెట్, హన్మకొండ బాల సముద్రం కూరగాయల మార్కెట్, వరంగల్ గిర్మాజీపేట మార్కెట్, వరంగల్ చౌరస్తాలో కూరగాయల మార్కెట్‌లో జరిగే క్రమవిక్రయాలను నమోదు చేసే నాథుడే లేడు..

సబ్సిడీల ఎత్తివేతతో సాగులో తగ్గుముఖం

కూరగాయలు, ఆకుకూరల సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సాహకాలు ఇవ్వడం లేదు. 2020-21లో సబ్సిడీలను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేసింది. దీంతో కాయగూరలు, ఆకుకూరలు సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వ తోడ్పాటు కరువైంది. కూరగాయలు, ఆకుకూరల విత్తనాలపై గతంలో 50శాతం సబ్సిడీ ఇచ్చేవారు. గత ఐదారేండ్లుగా ఈ విత్తనాల సబ్సిడీని ఎత్తివేశారు. మల్చింగ్ పేపర్‌పై 50శాతం సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్‌పై ఇచ్చే సబ్సిడీని కూడా ఎత్తివేశారు. పందిళ్ల సాగు చేసే రైతాం గానికి ప్రతి ఎకరాకు 1 లక్షల సబ్సిడీ ఇచ్చేవారు. ఈ సబ్సిడీని కూడా ఎత్తేశారు. టమాట తోటల్లో ఏర్పాటు చేసే ట్రెల్లీస్‌పై 1 ఎకరానికి రూ.15 వేలు సబ్సిడీ గతంలో ఇచ్చే వారు. దీన్ని కూడా విరమించుకున్నారు. ప్లాస్టిక్ క్రేట్స్ 50 శాతం సబ్సిడీని ఇచ్చేవారు. ఇది కూడా అమలులో లేదు.

అధిక ధరలతో వినియోగదారుల పరేషాన్

గత నెల రోజులుగా మార్కెట్‌లో కూరగాయలు కొనాలంటే వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు. లక్ష్మీపురం మార్కెట్‌లో కిలో టమాట రూ.45 చెబుతున్నా హన్మకొండ, కాజీపేట తదితర మార్కెట్‌లకు వచ్చేటప్పటికీ కిలో టమాట రూ.60-70ల మేరకు విక్రయిస్తుండడం గమనార్హం. మే మాసాంతానికి స్థానికంగా సాగు చేసిన కాయగూరలు, ఆకుకూరల పంటకాలం పూర్తి కావడంతో, ఇతర రాష్ట్రాల నుండి, ప్రాంతాల నుండి కాయగూరలు, ఆకుకూరలు గణనీయంగా దిగుమతి చేసుకుంటున్న పరిస్థితి వుంది. దీంతో సరుకు రవాణాతో కలిపి ధరలు తారాస్థాయికి పెరిగాయి. పచ్చిమిర్చి కిలో రూ.60 వుండడం గమనార్హం. జూన్, జూలై మాసాల్లో స్థానికంగా కాయగూరలు, ఆకుకూరలు లభ్యం కావు. దీంతో వాటిని దిగుమతి చేసుకోవాల్సిందే. ఏపి చిత్తూరు జిల్లా మదనపల్లి నుండి ప్రతిరోజు సుమారు 200-250 క్వింటాళ్ల టమాట దిగుమతి అవుతుంది. మహారాష్ట్ర నుండి పచ్చి మిర్చి రోజుకు 250-300 క్వింటాళ్లు దిగుమతి అవుతుంది. టమాట, బెండ, వంకాయ, కాకర, దొండ, బీరకాయ, సోరకాయ, మునగ, చిక్కుడు, గోడు చిక్కుడులతోపాటు పాలకూర, చుక్కకూర, బచ్చలికూర, కోతిమీర, పూదీన, మెంతికూర, కరివేపాకు, తోటకూరలను స్థానికంగానే రైతులు పండిస్తారు. ఏప్రిల్ మాసాంతం వరకు ఈ పంటలను నీటి వసతి వున్న ప్రాంతాల్లో పండించినా, మే మాసంలో వుండే ఎండలను బట్టి కాయగూరలు, ఆకుకూరల సాగు సాధ్యం కాదు. దీంతో జూన్, జూలై, ఆగస్టు నెలల్లో కాయగూరలు, ఆకుకూరల కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సిన పరిస్థితి రావడంతో ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఆలుగడ్డ, ఉల్లిపాయలు, వెల్లుల్లి, అల్లం తదితర రాబడులు బయటి మార్కెట్‌ల నుండి రావాల్సిందే.

కాయకూరలు	రాబడులు (క్వింటాళ్లు)	2.06.24 రిటైల్ ధరలు		రాబడులు (క్వింటాళ్లు)	14.6.24 రిటైల్ ధరలు	
		గరిష్ట	కనిష్ట		గరిష్ట	కనిష్ట
టమాట	180	35.00	30.00	240	45.00	40.00
పచ్చిమిర్చి	200	60.00	55.00	350	45.00	40.00
దేశి చిక్కుడు	4	65.00	60.00	52	65.00	60.00
గోరుచిక్కుడు	12	35.00	30.00	9	50.00	45.00
క్యాబేజి	63	25.00	20.00	42	25.00	20.00
బెండ	19	30.00	25.00	13	30.00	25.00
కాకర	0	0	0	14	55.00	50.00
కాలీఫ్లవర్	11	35.00	30.00	8	40.00	35.00
వంకాయ చమ్కీ	10	30.00	25.00	38	25.00	20.00
బిన్నీస్	2	140.00	130.00	2	140.00	130.00
క్యారెట్ (హైద్రాబాద్)	69	35.00	30.00	47	35.00	30.00
కీర	12	25.00	20.00	16	25.00	20.00
బీట్	8	25.00	20.00	11	30.00	25.00
ఆలు	30	35.00	30.00	32	35.00	30.00
చామ	10	45.00	40.00	13	45.00	40.00
బీరకాయ	0	0	0	5	55.00	50.00
దోస	40	25.00	20.00	29	30.00	25.00
దొండ	58	30.00	25.00	67	25.00	20.00
క్యాప్సికమ్	12	65.00	60.00	11	65.00	60.00
మొత్తం రాబడులు	740			999		



ఎంపీ కడియం కావ్యకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ పార్లమెంటు ఎంపీగా ఎన్నికైన డాక్టర్ కడియం కావ్య స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శుక్రవారం పర్వతగిరి ఎంపీడీఓ ఎం శంకర్‌నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్ కుమార్, సూపరిండెంట్ అయేషా పర్వీన్ పంచాయితీ కార్యదర్శి జూకంటి సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది రాంప్రసాద్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిన్నింటి సునీల్‌రావు, జూలపల్లి గంగాధర్ రావు, సురేందర్‌రావు, కూసం రాంచందర్, దారం పూర్ణచందర్, సుధాకర్, మండ మధు, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ గౌడ్, కార్యదర్శి బొక్కల ప్రమోద్,నాయకులు రాజేశ్, వంశీ తదితరులు ఎంపీ కావ్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష

నవతెలంగాణ-పర్వతగిరి


వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పలు శాఖల ఉన్నతాధికారులతో నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనుల పరిస్థితుల దృష్ట్యా సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్‌లో జరిగే అభివద్ధి పనులను ఏ అధికారి కూడా జాప్యం చేయకుండా వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట రైతు సంఘం ధర్నా

నవతెలంగాణ-వరంగల్

ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి విత్తనాలు, పురుగుమందులు అందించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం అధ్వర్యంలో శుక్రవారం వరంగల్ జిల్లా నాయకులు అర్షం అశోక్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు చిర్రా సూరి మాట్లాడుతూ ప్రభుత్వం విత్తనాలు, ఎరువులను 50శాతం సబ్సిడీతో రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై పనులు చేస్తున్నప్పటికీ రుణాలు మాఫీ గాక కొత్త రుణాలు లభించకపోవడంతో రైతులు ప్రయివేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ అప్పులు ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులకు రెండుల లక్షల రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం వరంగల్ జిల్లా నాయకులు ధార లింగయ్య, మైదం ఫాణీ, పైడి, రవి, మోహన్, సతీష్, అంకూస్, శివ పాల్గొన్నారు.



ఆల్ ఇండియా క్రాప్ కమిటీ సమావేశాలకు 'బొమ్మినేని'

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పంజాబ్ రాష్ట్రంలోని లూథియానా జిల్లాలో శుక్రవారం జరిగిన ఆల్ ఇండియా క్రాప్ కమిటీ సమావేశానికి తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేష్‌లు హాజరయ్యారు.ఈ సందర్భంగా బొమ్మినేని రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ లుథియానాలో జరిగిన సమావేశానికి దేశంలోని పంజాబ్ మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి ఎక్స్పోర్టర్స్, స్పిన్నింగ్ మిల్లర్స్, వ్యాపార ప్రతినిధులు హాజరై గతేడాది వచ్చిన మొత్తం క్రాఫ్, వినియోగం, ఎక్స్పోర్ట్, ఇంపోర్ట్ ఎంత అయినవి అనే విషయాలపై చర్చించినట్లు తెలిపారు. సీజన్ పూర్తి కావడానికి ఇంకా రెండు నెలల సమయం ఉన్నందున ఫైనల్ కంక్లూజన్ కోసం పూర్తిస్థాయిలో అంచనా వేసి రిపోర్ట్ తయారు చేసి ప్రభుత్వానికి తెలియజేసేందుకు, పంట ఉత్పత్తులు ఇంటర్నేషనల్ మార్కెట్ గురించి కులంకుశంగా చర్చించినట్లు తెలిపారు. కాగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆహ్వానం మేరకు సమావేశానికి హాజరైన బొమ్మినేని రవీందర్‌రెడ్డి, కక్కిరాల రమేష్‌లు సమావేశంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రంలో క్రాప్ ప్రొడక్షన్ గురించి చర్చించి, వివరాలను తెలిపారు.

టెస్కాబ్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి



జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో ఇటీవల తెలంగాణ టెస్కాబ్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా నియమితులైన మార్నేని రవీందర్‌రావును శుక్రవారం పర్వతగిరి మాజీ జడ్పీటీసీలు మేడిశెట్టి రాములు, లూనావత్‌పంతులు నాయక్, జిల్లా పరిషత్ కోఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్,జోజిరెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

కార్యాలయంలో కానరాని తహసీల్దార్

ఇబ్బందులు పడుతున్న రైతులు, ప్రజలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మారుమూల మండలం ఎవరు వచ్చి అడుగుతారులే అనుకుంటారో ఏమో చెన్నారావుపేట తహసీల్దార్ ఎప్పుడూ కార్యాలయంలో సమయానికి వచ్చిన దాఖలాలు లేవు. కార్యాలయానికి వచ్చినా ఏదో ఒక దరఖాస్తు, మీటింగ్, విచారణ అంటూ వెళ్తుంటారు. తహసీల్దార్ కార్యాలయంలో అధికారి నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు వచ్చిందే సమయం.. చేసిందే డ్యూటీగా అనే చందంగా తయారైంది, ఇదేమనిప్రశ్నిస్తే కొర్రీలు తప్పవు, రకరకాల పనుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న రైతులు రోజుల తరబడి పత్రాలు ఇవ్వకుండా జాప్యం చేస్తుంటారు. మండలంలోని తహసీల్దార్ సమయ పాలన పాటించకపోవడంతో రైతులు రిజిస్ట్రేషన్ కోసం వివిధ పనుల నిమిత్తం వచ్చి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం 10గంటలకు రావాల్సిన తహసీల్దార్ మధ్యాహ్నం రెండు గంటలు అయినా రాకపోవడంతో ఎదురుచూసి తీవ్ర ఇబ్బందులకు గురైనట్లు వివిధ పనులపై వచ్చిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

గత కొన్ని రోజులుగా నిత్యం ఇదే తంతు జరుగుతున్నట్లు పలువురు రైతులు, రిజిస్ట్రేషన్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి కార్యాలయం ఎదురుగా ఉన్న చెట్ల కింద కూర్చొని నిరీక్షించి నానాపాట్లకు గురవుతున్నట్లు చెబుతున్నారు.కార్యాలయంలో వివిధ సమస్యలు పరిష్కారం కోసం వచ్చే రైతులు కార్యాలయంలో అధికారులు ఎవరూ లేకపోవడంతో ఏం చేయాలో ఎవరిని కలవాలో అర్థం కాక



సతమతమవుతున్నట్లు చెబుతున్నారు. నాయబ్ తహసీల్దార్ సైతం ఎప్పుడు వస్తారో ఎప్పుడు, రారో తెలియని పరిస్థితి నెలకొన్నట్లు వాపోతున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో అధికారుల సమయపాలనపై మండల ప్రజల నుంచి తీవ్ర అభ్యంతరాలు రావడంతో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయాన్ని 'నవతెలంగాణ' సందర్శించింది. ఈ సందర్భంగా మధ్యాహ్నం రెండు దాటిన కార్యాలయంలో ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు మినహా మిగతా రెవెన్యూ అధికారుల కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. సమయపాలన గురించి పట్టించుకునే వారు లేరని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి అధికారుల సకాలంలో కార్యాలయంలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రక్తదాతలు ప్రాణదాతలతో సమానం

నవతెలంగాణ-నర్సంపేట

ఆపదలో అవసరం ఉన్న వారికి రక్తదానం చేసిన వారు ప్రాణదాతలుగా నిలుస్తారని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కెళ్లపెల్లి రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం జిల్లా ఆసుపత్రిలో ప్రపంచ రక్తదాన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధాన పరిస్థితిలో తలసేమియా వంటి వ్యాధులతో పాటు అనేక రకాల ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. సకాలంలో వైద్యం అందించడానికి అవసరమైన రక్తం అందక చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయడం వల్ల ప్రాణాలను కాపాడినవారవుతారన్నారు. 18నుంచి 60 యేండ్లలోపు ఉన్న ప్రతి పౌరుడు రక్తదానం చేసి మరొకరి ప్రాణ దాతలు కావాలని సూచించారు. ఈ కార్యక్రమలో 25 దఫాలుగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, 9 దఫాలుగా రక్తదానం చేసిన రాము సేవక్‌ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో పీ.ప్రకాష్,



వరంగల్ జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి పీ.గోపాల్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కిషన్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంటెండ్ మనోజ్‌లాల్, డాక్టర్ విరిన్, స్నేహ, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ వేముల సాంబయ్య, ఎన్ఎస్‌యు జిల్లా నాయకులు బయ్యారపు అఖిల్, పట్టణా ధ్యక్షులు కటారి ఉత్తమ్‌కుమార్, దండెం రతన్ కుఆమర్, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం 20వ డివిజన్ అధ్యక్షుడిగా సురేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

అఖిల భారత పద్మశాలి సంఘం 20వ డివిజన్ అధ్యక్షునిగా ములుక సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అఖిల భారత పద్మశాలి సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం కాశిబుగ్గలోని పద్మశాలి పరపతి సంఘం భవన్‌లో జరిగిన సమావేశంలో సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పద్మశాలి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శిగా గోరంటాల రాజు, ఉపాధ్యక్షునిగా బాసాని శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర విద్యా విభాగం అధ్యక్షునిగా నందల చందర్‌బాబు, గౌరవ అధ్యక్షునిగా గంజి



సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాల మోహన్‌రాజ్, ప్రధాన కార్యదర్శిగా మార్త జగన్, కోశాధికారిగా బొప్పరాతి నగేష్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాటేటి అశోక్, పిట్టల ఉపేందర్, కుసుమ సారంగపాణి, కోట విజయ్, కోట సతీష్, కోట కనకరాజు, గోనె దయాకర్, తదితరులు పాల్గొన్నారు.




అంగన్‌వాడీ కేంద్రాల అధ్వర్యంలో బడిబాట

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ఇల్లందలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రాల అధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించినట్లు సీడీపీఓ డేబోర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ఇల్లందలోని ఐదు అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లతో కలిసి బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు ఉన్న సౌకర్యాలపై వివరించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో 8మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ చంద్రకళ, అంగన్‌వాడీ టీచర్లు, సుజాత, సాయిబీబీ, మాధవి, భాగ్యలక్ష్మి, భారతి పాల్గొన్నారు.

పర్వతగిరిలో : మండలంలోని ఇస్లావత్ తండాలో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు పుస్తకాలు,పెన్నులు, ఆట వస్తువులు అందించి ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సుగుణ,ఆయా సునీత, పిల్లలు పాల్గొన్నారు.



ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బుధరావుపేటల ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి నుండి 12వ తరగతికి ప్రవేశాలకోసం అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు. గతేడాది గొప్ప ఫలితాలతో మండలంలో ఆదర్శ పాఠశాల ముందు వరుసలో నిలబడినట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన విద్యాపకులచే విద్యను అందించి విద్యార్థులను విజ్ఞాన వంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పాఠశాల కృషి చేస్తుందని అన్నారు. నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు బుధరావుపేటలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న ఏడుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారని, వారికి తొమ్మిదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం రూ.12వేల చొప్పున స్కాలర్షిప్ వస్తుందని తెలిపారు. శుక్రవారం స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ సుధాకర్ అభినందించారు.

వేం పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి మంత్రులు, ఎమ్మెల్యేల నివాళి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



శుక్రవారం హనుమకొండ సిఎస్ఆర్ గార్డెన్ నందు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి అన్న పురుషోత్తం రెడ్డి సంవత్సరికం లో మంత్రివర్యులు కొండా సురేఖ దానసరి అనసూయ (సీతక్క), పొన్నం ప్రభాకర్, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ప్రభుత్వ విప్‌లు జాటోతు రామచంద్రనాయక్, ఆది శ్రీనివాస్ సహచర శాసనసభ్యులు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, మానుకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంటవిజయ రమణారావు, పాలకుర్తి శాసనసభ్యులు హనుమాన్ యశస్విని రెడ్డి, కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించగా వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మారినేని రవీందర్ రావు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మైనర్ పిల్లలచే వ్యర్థాల తరలింపు

- పట్టింపులేని బాలకార్మిక శాఖ అధికారులు
- ఆందోళనలో ప్రజాసంఘాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



బాలల సంక్షేమం కోసం ఎన్ని చట్టాలు రూపొందించినప్పటికి బాలల భవితవ్యం ప్రశ్నార్థకంగానే మారుతుందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం బాలల సంరక్షణ కోసం ఎన్ని చట్టాలు చేస్తే ఏంలాభం వాటిని పర్యవేక్షించాల్సిన అధికారులు విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడంతోనే అవి అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. చట్టాలు ఉన్నోడి చుట్టాలుగా మారితే నిరుపేద బాలల భవితవ్యం ప్రశ్నార్థకంగానే మిగులుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే... జిల్లా వ్యాప్తంగా బాలల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇటు ప్రజలను అటు అధికారులను అప్రమత్తం చేస్తూ బాలల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని పదేపదే చెబుతోంది. బాలల భవితవ్యాన్ని కాలరాస్తున్న దోపిడిదారుల నుంచి వారి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాల్సిన అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు మిన్నకుంటున్నారనే ఆరోపణలకు నిలువెత్తు సాక్ష్యం జిల్లా వ్యాప్తంగా దర్శనమిస్తోంది. హనుమకొండ జిల్లాలోని పలు చికెన్ సెంటర్‌ల నిర్వాహకులు చికెన్ వ్యర్థాలను ఒక బస్తా సంచిలో నిల్వ చేసి ఊరికి దూరంగా నిర్మానుశ్య ప్రాంతంలో గోయ్యి తీసి పాతరవేసేవారు.

ప్రస్తుతం చికెన్ సెంటర్ నిర్వాహకులు వాటి వ్యర్థాలను ఓ వ్యాపారికి సరఫరా చేస్తున్నారు. ప్రతి వారంలో రెండు రోజులు ఓ వ్యాపారి వాహనంలో వచ్చి చికెన్ వ్యర్థాలను తీసుకెళ్తూ ఉంటాడు. ఈ చికెన్ వ్యర్థాలు ఎక్కువ కాలం నిల్వ ఉంచడంతో చుట్టు పక్కల వారికి దుర్వాసన వస్తుందని ఇప్పటికే ఫిర్యాదులున్నాయి. ఈ క్రమంలో ఆ చికెన్ వ్యాపారి తీసుకువెళ్లే వాహనంలో వ్యర్థాలను డంపు చేసే వారు మైనర్‌లు కావడం గ్రామస్తులను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. చికెన్ వ్యర్థాల రవాణకు కూలీలుగా మైనర్ బాలురను వినియోగిస్తూ వారి భవతవ్యాన్ని కాలరాస్తున్న వ్యాపారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ప్రతీ సోమవారం విద్యుత్ ప్రజావాణి

- టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



టీజీ ఎన్పీడీసీఎల్ లోని విద్యుత్ వినియోగదారులకు మరింత చేరువయ్యే కార్యక్రమంలో భాగంగా వారి ఫిర్యాదులను తీసుకొని వాటిని సకాలంలో పరిష్కరించేందుకు ప్రతి సోమవారం 'విద్యుత్ ప్రజావాణి' నిర్వహించనున్నట్లు సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమాన్ని విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం కొరకు టీజీ ఎన్పీడీసీఎల్ 16 సర్కిళ్ల పరిధిలోని అన్ని ముఖ్య కార్యాలయాల్లో అనగా సర్కిల్ ఆఫీస్, డివిజన్ ఆఫీస్, ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు, సర్కిల్ ఆఫీస్ లో అదే రోజు సమయం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. విద్యుత్ ప్రజా వాణి కార్యక్రమంన్ని పటిష్ట పరిచడంలో భాగంగా సమీక్షలు నిర్వహించి విద్యుత్ వినియోగదారులు చేసే ఫిర్యాదులను సకాలంలో పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు . టీజీ ఎన్పీడీసీఎల్ లోని ఎన్పీడీసీఎల్ పోర్టల్, కన్జ్యూమర్ రిసెప్షన్ డెస్క్ లకు అనుసంధానిస్తూ విద్యుత్ ప్రజావాణి అని మరొక పోర్టల్ ను ఏర్పాటు చేసి వినియోగదారులకు మరింత చేరువలో ఉద్యోగస్తులు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారవేదికగా విద్యుత్ ప్రజావాణి నిలుస్తుందన్నారు.

జాతీయస్థాయి రగ్బీ పోటీలకు శ్వేత ఎంపిక

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని గోవిందాపూర్ గ్రామ శివారు లోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల కళాశాల విద్యార్థి తుత్తుర్ల శ్వేత జాతీయస్థాయి రగ్బి పోటీలకు ఎంపికైనట్లు స్పెషల్ ఆఫీసర్ మాధవి తెలిపారు. ఈనెల 11 నుండి 13 వరకు హైదరాబాదు లోని జింఖానా స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిఈటి వైనాల కావ్య తెలిపారు. ఈనెల 19 నుండి 21 వరకు పూణేలో జరిగే జాతీయస్థాయి పోటీలలో శ్వేత పాల్గొననున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన శ్వేతను స్పెషలాఫీసర్ మాధవి, పిఈటి కావ్య, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

కేజీబీవీని సందర్శించిన జిఈసిఓ

నవతెలంగాణ-వేలేరు

మండలకేంద్రం వేలేరులోని కెజిబివిని హన్మకొండ జిఈసిఓ సునిత శుక్రవారం సందర్శించారు. పాఠశాల ఎస్ఓ శ్రవంతి ఆధ్వర్యంలో సిబ్బందితో సమావేశం ఏర్పరచి విద్యార్థులనమోదు, నాణ్యమైన బోధనాభ్యసనప్రక్రియ విజయవంతానికి, పాటశాల నిర్వాహణపై పలుసూచనలు చేసారు. బాల సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథి స్తానిక జెడ్పిటిసి చాడ సరిత, ఎంపిటిసి బత్తుల జ్యోతితో కలిసి విద్యార్థినీలకు పాఠ్య, రాత, ఏకరూప దుస్తుల పంపిణీ చేసారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

మాంటిస్సోరి ప్రైమ్ పాఠశాలలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-హసన్‌పర్తి



గ్రేటర్ 65వ డివిజన్ పరిధి ఎల్లాపూర్ మాంటి స్సోరి ప్రైమ్ పాఠశాలలో ప్రపంచ రక్తదాత దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాల యాజమాన్యం రక్తదాన శిభిరాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా మాంటిస్సోరి విద్యా సంస్థల చైర్మెన్ గండ్ర సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు మానవతాదృక్పథంతో వ్యవహరించి సాటి మనిషిగా ఇతరులకు సాయం చేయాలన్నారు. రక్తదానంచేయడం వల్ల ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని తమ విద్యా సంస్థలు సామాజిక సేవలో ఎల్లప్పుడు ముందుంటాయని చెప్పారు. నేటి సమాజంలో అత్యంత ఆవశ్యకమైనది రక్తదానమేనని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ముగ్గురి ప్రాణాలకు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బైజావర్గీస్, వైస్ చైర్మెన్ సీస్‌జోస్, ప్రిన్సిపాల్ జ్యోతికపఫాత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోలీసుల ఎదుట మావోయిస్టు దంపతుల లొంగుబాటు

- జనజీవన స్రవంతిలోకి తిక్క సుష్మిత దూల దంపతులు
- రివార్డు అందజేసిన ఇంచార్జి సీపీ అభిషేక్ మొహంతి



నవతెలంగాణ-హసన్‌పర్తి

హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సూదన్‌పల్లికి చెందిన తిక్క సుశ్మిత (27) దూల దంపతులు శుక్రవారం వరంగల్ పోలీసుల సమక్షంలో లొంగిపోయినట్లు వరంగల్ నగర ఇంచార్జి పోలీసు కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. లొంగిపోయిన సుశ్మితదూల దంపతులకు ప్రభుత్వం ప్రకటించిన రివార్డును ఇంచార్జి సీపీ అందజేశారు. లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు సెంట్రల్ కమిటీ మెంబెర్‌లని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇంచార్జి పుల్లూరి ప్రసాదరావు, ఏ.చంద్రన్న వద్ద సుష్మిత, సెంట్రల్ కమిటీ స్టాఫ్‌గా దూల ప్రొటెక్షన్ టీం మెంబర్‌గా పనిచేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సూదన్‌పల్లి గ్రామానికి చెందిన తిక్క సుశ్మిత ఆలియాస్ చైతే (27) ఇంటర్మీడియేట్ వరకు చదువుకుంది. సుశ్మిత తండ్రి తిక్క సుధాకర్ మావోయిస్టు సానుభూతి పరుడుగా పనిచేశాడు. తండ్రిని చూసి ఆకర్షితురాలైన సుష్మిత చదువు అనంతరం 2016లో ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కోమటిపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో బడే చొక్కారావు ఆలియాస్ దామోదర్ సమక్షంలో మావోయిస్టు పార్టీలో చేరింది. ఛత్తీస్‌గడ్ రాష్ట్రం సుకుమా జిల్లా, పరియా గ్రామానికి చెందిన మడకం దూల ఆలియాస్ దూల 5వ తరగతి వరకు చదువుకున్నాడు. దూల అన్నయ్య ఐయేత 2008 సీపీఐ మావోయిస్టు పార్టీలో చేరాడని అతన్ని చూసి ఆకర్షితుడైన దూల 2015లో ఏరియా కమిటీ మెంబర్ జోగి ప్రోత్సాహంతో సీపీఐ మావోయిస్టు పార్టీలో చేరాడు.

మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సమయంలో వీరిద్దరి మధ్య పరిచయం ఏర్పడి 2020 మార్చి నెలలో 30వ తేదీన వివాహం చేసుకున్నారు. తరువాత వీరు వివిధ హోదాల్లో పలు చోట్ల పనిచేసారు. మావోయిస్టు సిద్ధాంతాలపై నమ్మకం కోల్పోయి, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పునరావాస పథకం గురించి తెలుసుకుని ఆకర్షితులైన వీరిరువురు శుక్రవారం వరంగల్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిరువురికి ఒక్కొక్కరికి రూ.4 లక్షల నగదు రివార్డ్ వున్నదని ఆమొత్తాన్ని బ్యాంకు డీడీ రూపంలో వరంగల్ నగర ఇంచార్జి పోలీసు కమిషనర్ చేతుల మీదుగా సుశ్మితదూల దంపతులకు అందజేశారు. ఈ సమావేశంలో కాజీపేట ఏసీపీ తిరుమల్, హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ సురేష్, పోలీసులు పాల్గొన్నారు.

ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు ....

ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో తిక్క సుశ్మిత మృతి చెందినట్లుగా పోలీసులు ప్రకటించడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. పోలీసులు శవపరీక్ష కోసం ఘటనా స్థలానికి తీసుకెళ్లి సుశ్మితను గుర్తించాలని కోరడంతో ఆ ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశంలో సుశ్మిత ఆనవాళ్లు లేకపోవడంతో తండ్రి సుధాకర్ ఊపిరి పీల్చుకున్నాడు. తన కూతురు ఇంకా బతికే ఉందని ఎప్పటికైనా తన కూతురు సుశ్మిత తమ వద్దకు వస్తుందని ఎదురు చూసిన తండ్రి తిక్క సుధాకర్ కల నిజమైంది. దీంతో సూదన్‌పల్లిలో పండుగ వాతావరణం నెలకొంది.

రెడ్‌క్రాస్‌లో ఘనంగా ప్రపంచ రక్తదాత దినోత్సవం





నవతెలంగాణ-నయీం నగర్

ప్రపంచ రక్తదాత దినోత్సవాన్ని శుక్రవారం హనుమకొండ జిల్లా రెడ్‌క్రాస్ భవన్ హన్మకొండలో రెడ్‌క్రాస్ పాలకవర్గం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై రక్త గ్రూప్ లను కనుగొన్న శాస్త్రవేత్త కార్ల్ ల్యాండ్ స్టినేర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ రక్తకేంద్రం, తలసీమియా సెంటర్, జనరిక్ మెడికల్ షాప్ నిర్వహణలో రాష్ట్రంలోనే ద్వితయ స్తానంలో ఉంది, కరోనా కాలంలో, వరదలు వచ్చినప్పుడు బాధితులకు నిత్యావసర సరుకులు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ఆదుకున్నారు. అత్యవసర సమయంలో రెడ్ క్రాస్ సేవలు ముందుంటాయి. ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానంచేసిన రక్తదాతలను, రక్తదాన శిబిరాలు నిర్వహించిన ఆర్గనైజర్లను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పి.విజయ చందర్‌రెడ్డి మాట్లడుతూ మానవ శరీరంలోని రక్తం గ్రూపులను కనుగొన్నది కార్ల్ ల్యాండ్ స్టీనర్ 1868 జూన్ 14న జన్మించారని, అయన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచ రక్తదాత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం రక్తదాతలను మోటివేట్ చేసి రక్తదానశిబిరాలను నిర్వహించే వారికి, ఉత్తమ రక్తదాతలుగా ఎంపికైన వారికి కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రము, షీల్డ్, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, వైస్‌చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ సంధ్యారాణి, బాశెట్టి హరిప్రసాద్, రక్తదాతలు, బ్లడ్‌డొనేషన్ క్యాంప్ ఆర్గనైజర్స్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

దోపిడీ విముక్తి కోసం పోరాడిన వ్యక్తి చేగువేరా : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-నయీంనగర్

పేదల పక్షాన చివరివరకు పోరాడిన వీరుడు చేగువేరా అని డివైఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అన్నారు. చేగువేరా 96వ జయంతి సందర్భంగా రంనాగర్ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కిషోర్‌మాట్లాడుతూ ప్రపంచ విప్లవకారుడు, యువతరానికి ఆదర్శ నాయకుడు చేగువేరాను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వైద్య వృత్తిలో, ఇంజినీరింగ్ విద్యలో పట్టా పుచ్చుకొని, బహు భాషల్లో అనర్గళంగా మాట్లాడే ప్రావీణ్యం, రచయితగా, కవిగా రాణించిన వ్యక్తి చేగువేరా అన్నారు. ప్రజలను ఆర్థిక, రాజకీయ, సాంఘిక దోపిడీ నుంచి విముక్తి కోసం,సామ్రాజ్యవాదాన్ని అంతమొందించాలని పోరాటం చేసిన గొప్ప విప్లవకారుడు అని వెల్లడించారు. జీవితాంతం ప్రజలకోసం జీవించిన మహానాయకుడు అని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో యువత మతానికి, మత్తు వ్యసనాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. వాటిని వదిలి అన్యాయానికి వ్యతిరేకంగా నిలిచినప్పుడే చేగువేరా ఆశయాలు సాధించగలం అని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్, రాచపుడి యువన్ తదితరులు పాల్గొన్నారు.

చేగువేరా స్ఫూర్తితో పోరాడాలి

శాయంపేట : ప్రపంచ విప్లవకారుడు చేగువేరా స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని పూలే యువజన సంఘం అధ్యక్షుడు పిట్టల వికాస్ పిలుపునిచ్చారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చేగువేరా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చేగువేరా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ అమెరికా దేశంలో ధృఢంగా ఉన్న ఆర్థిక తారతమ్యాలు, ఏకస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థ, నూతన వలస వాదం, సామ్రాజ్యవాదం పైన పోరాడిన పోరాట యోధుడే చేగువేరా అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పూలే యువజన సంఘం నాయకులు చందు, సాయిమనోజ్, బాలరాజు, సన్నీ, చంద్రకాంత్ పాల్గొన్నారు.

ముళ్లచెట్లను తొలగించిన పోలీసులు

నవతెలంగాణ-నడికూడ



గురువారం సాయంత్రం బీభత్సమైన గాలితో కూడిన వర్షానికి మండలంలోని పులిగిల్లకు వెళ్లే ప్రధాన రహదారికి అడ్డుగా చెట్లు విరిగిపడడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా ఉందని సమాచారం తెలుసుకున్న ఎస్సై రమేష్ వెంటనే స్పందించి పోలీస్ సిబ్బందితో కలిసి రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లను డోజర్ సహాయంతో తొలగించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే స్పందించి రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించినందుకు ప్రయాణికులు పోలీసులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

నేడు పలుచోట్ల విద్యుత్ అంతరాయం

విద్యుత్ ఏఈ రాంశెట్టి మౌనిక

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని చింతగట్టు సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలలో శనివారం ఉదయం 8.30 గంటల నుంచి ఉదయం 11.30 గంటల వరకు విద్యుత్ అంతరాయం విధిస్తున్నట్లు మండల విద్యుత్ ఏఈ రాంశెట్టి మౌనిక, చింతగట్టు టౌన్ ఏఈ డి.ప్రదీప్ తెలిపారు. చింతగట్టు సబ్ స్టేషన్ పరిధి హసన్‌పర్తి, భీమారం, చింతగట్టు, కేసీ క్యాంపు, రామారం, కొమటిపల్లి, భద్రకాళీ నగర్, ఎర్రగట్టుగుట్ట, కిట్స్ కళాశాల పరిధిలోని పలు ప్రాంతాలలో విద్యుత్ కోత అమలులో ఉంటుందన్నారు. వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏఈ తెలిపారు.

దేశిని లక్ష్మి నారాయణకు రాష్ట్ర ఉత్తమ ప్రజాసేవ అవార్డు

నవతెలంగాణ-హసన్‌పర్తి

భీమారం సాయి గణేష్ కాలనికి చెందిన కేయూ వాకర్స్ సంఘం సభ్యులు, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధి దేశిని లక్ష్మి నారాయణకు రాష్ట్ర ఉత్తమ ప్రజా సేవా అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సీపీరాధాకృష్ణన్ ప్రకటించారు. ఈ అవార్డును ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదారాబాద్‌లోని రాజ్ భవన్‌లోని సంస్కృతి భవన్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెడ్‌క్రాస్ ఛైర్మెన్ అజయ్ మిశ్రా, వైస్ చైర్మన్ బుర్ర వెంకటేశంల చేతుల మీదుగా దేశిని లక్ష్మి నారాయణకు ప్రధానం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తలసేమియా వ్యాధిగ్రస్తుల ఆదుకునేందుకు మే నెలలో లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాలు నిర్వహించి 985 యూనిట్ల రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్ వారికి అందించడం జరిగిందని రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ తెలిపారు. లక్ష్మినారాయణకు అవార్డుతో పాటు షీల్డ్, ప్రశంస పత్రాన్ని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ క్రిస్టియానా , వరంగల్ రెడ్ క్రాస్ ప్రతినిధి ఈవీ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్

నవతెలంగాణ-హసన్‌పర్తి

పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ అంశాలపై అధికారులతో నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, తహసిల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమీషనర్ పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్‌మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, జిల్లాలో ఉన్న భూముల మార్కెట్ విలువ రిపోర్ట్‌వెంటనే రిపోర్టు చేయాలన్నారు. శుక్రవారం సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి : దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్-2024లో భాగంగా రెండవ రోజు క్రీడలు ఉత్సాహ భరిత వాతావరణంలో సాగాయి. ఉదయం ఆర్ట్స్‌కాలేజ్ గ్రౌండ్లో జరిగిన క్రికెట్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్యలు ముఖ్య అతిథిగా హాజరైన కాజీపేట ఏసీపీ తిరుమల్ కు పరిచయం చేశారు. అనంతరం టాస్ వేసి 2వ రోజు క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ప్రెస్ క్లబ్ హాల్ లో క్యారం, చెస్ పోటీలను ప్రారంభించిన వరంగల్ పశ్చిమ మాజీ ఎంఎల్ఏ, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయభాస్కర్ స్పోర్ట్స్ మీట్-2024లో భాగంగా శుక్రవారం నుండి ప్రారంభమైన క్యారం పోటీలను దాస్యం వినయభాస్కర్ ప్రారంభించారు. క్రీడాకారులైన జర్నలిస్టులతో కలసి క్యారం, చెస్ ఆడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఉరుకులు, పరుగులతో విధులు నిర్వహించే జర్నలిస్టులకు క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు గొకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, వరప్రసాద్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మాటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, యండీ నయీంపాషా, కమటం వేణుగోపాల్, గుండెబోయిన దిలీప్, కందుకూరిసంజీవ్, నన్నపునేని భరత్, మంచాల రాజు, బాలవారి విజయ్, వివిధ క్రీడా కమిటీల ఇంచార్జులు, పలు ఛానళ్ళ, పత్రికల బ్యూరోచీఫ్‌లు, స్టాఫ్ రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు హాజరయ్యారు.

జీరో విద్యుత్ ప్రమాదాలే లక్ష్యంగా చర్యలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఎన్పీడీసీఎల్ హనుమకొండ సర్కిల్ పరిధిలో జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టామని ఎస్ఈ కే. వెంకట్‌రమణ తెలిపారు. ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం వలన విద్యుత్ వినియోగదారుల గృహాల్లోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడంవల్ల, నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు,మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు. ఓ అండ్ ఎం ఉద్యోగులు భద్రతా పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తూ వారికి భద్రత పరికరాలు అందచేస్తున్నామని అన్నారు. విద్యుత్ ప్రమాదాలపై భద్రతా జాగ్రత్తలను ప్రజలకు అవగాహన పెంపొందించడానికి మున్సిపాలిటీ, కార్పొరేషన్ కార్యాలయాలు, బస్టాండ్, రైల్వేస్టేషన్లు, బహిరంగ ప్రదేశాలు, సినిమా థియేటర్లు, క్రాస్ రోడ్ జంక్షన్లు, పాఠశాలలు, కళాశాలలు మొదలైన ప్రదేశాల్లో విద్యుత్ భద్రత అవగాహన సదస్సులు, నివారణ సూచనలు , జాగ్రత్తలు తెలియచేసే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. టీజీ ఎన్పీడీసీఎల్‌ను విద్యుత్ ప్రమాదాలు తగ్గించడానికి క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరు విధిగా భద్రత పరమైన చర్యలు తీసుకోవాలని, జీరో విద్యుత్ ప్రమాదాల ధ్యేయంగా పని చేయాలనీ కోరారు.

ముజీబ్‌కి టీఎన్‌జీఓల సన్మానం

నవతెలంగాణ-సుబేదారి



టీఎన్జీఓస్ యూనియన్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శిగా నేడు నూతనంగా ఎన్నికైన ముజీబ్‌ను, కేంద్రసంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్‌లను హనుమ కొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్‌జీఓస్ బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ నూతనంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ముజిబ్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ నాయకత్వంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తారని వారికి హనుమకొండ జిల్లా ఉద్యోగులు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొంటూ వారికి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు.

నూతనంగా ఎన్నికైన ముజీబ్ మాట్లాడుతూ ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఉద్యోగ సంఘాల నేతలకు ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్ ,కేంద్ర సంఘ నాయకులు శ్యామ్ సుందర్, కత్తి రమేష్, సారంగపాణి, మోయిజ్, లక్ష్మి ప్రసాద్, జిల్లా నాయకులు ఆకుల రాజమౌళి, రామ్ ప్రసాద్, రాజీవ్, అనూప్, ఫైడిరాజు, ప్రణయ్, పథ్వి, రామాంజనేయులు, నవీన్, సుధాకర్, మెహబూబ్, మిస్బా తదితరులు ముజీబ్ కి అభినందనలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో వైద్య పరీక్షలు

నవతెలంగాణ-నడికూడ

జిల్లా ఆర్ బిఎస్ కే పరకాల టీం వారు నడికూడ మండలంలోని నర్సక్కపల్లె అంబేద్కర్ కాలనీలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పుట్టినప్పటి నుండి ఐదేళ్లలోపు బాలబాలికలను వైద్యబృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్న పిల్లలకు సీజనల్ వ్యాధులు, వారికి వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. పుట్టుకతో కలిగే అంగవైకల్యాలు, పోషకాహార లోపంతో కలిగే ఇబ్బందులను తగ్గించుట కొరకు సూచనలు చేశారు. అంగన్వాడీ సెంటర్లలో లభించే బాలామతం, పాలు, గుడ్లు ఆహారమును చిన్న పిల్లలు తీసుకుని అంగన్వాడి సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో భోజనం చేసి గుడ్డు, పాలు అలాగే పౌష్టికాహారం తీసుకొని సరైన పోషణతో ఉండే ఆరోగ్యవం తమైన పిల్లలకు జన్మనివ్వాలని తెలిపారు. ఈ వైద్య బృందంలో డాక్టర్ రవీందర్, డాక్టర్ సంధ్యారాణి, కవిత, ఏఎన్ఎం బోసు బాబు, ఫార్మసిస్ట్, అంగన్వాడీ టీచర్స్ కోడెపాక సుప్రియ, ఆయా జన్ను వనజ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

గాలి వానతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య

నవ తెలంగాణ-జఫర్‌గడ్



గాలి వానతో, ఈదురు గాలులతో పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి రైతును ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మండలంలోని తమ్మడపల్లిజి గ్రామంలో గురువారం సాయంత్రం గాలివానతో ఎండీ శంషుద్దీన్, షబానా రైతు దొండకాయ తోట ఈదురు గాలులతో పంట పూర్తిగా నష్టపోయిందని తెలుసుకుని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పంటను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, నాయకులు వేల్పుల పెదరాములు, రాపర్తి రజిత, ముక్కెర గంగరాజు, పులిగిల్ల నాగరాజు, రాపర్తి సోమన్న, వేల్పుల చిన్న రాములు, కాట శ్రీను, పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

కౌన్సిలర్ గాదెపాక రాంచంద్రం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని జనగామ మున్సిపల్ 16వ వార్డ్ కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదెపాక రామచంద్రం కోరారు. గురువారం స్థానిక హరిజన హరిజన కాలనీలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నిర్మల రాములు అధ్యక్షతన సామూహిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామచంద్రం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలకు పలుకలు, పెన్సిళ్లను, బలపాలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శాంత, ఆంజనేయులు, అండాలు, జసిన్తారాణి, అంజమ్మ, రాజేష్, హరిత, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.



వర్షాలు పడాలని జలాభిషేకం

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తమ్మడపల్లి, తిమ్మంపేట గ్రామాలలో వర్షాలు పడాలని మహిళా సంఘం మహిళలు, వర్షాలు పడాలని బొడ్రాయి, దుర్గమ్మ, పోచమ్మ, పలు దేవతలకు వర్షాలు సకాలంలో పడాలని దేవతలకు జలాభిషేకం చేశారు. తొలకరిజల్లులు పడటంతో రైతులు విత్తనాలు నాటారు. అప్పటి నుంచి వర్షాలు పడకపోవడంతో మహిళలందరూ కలిసి దేవతలకు బిందెలతో జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మహిళలు కుక్కల సత్తెమ్మ ,గంగుల లక్ష్మి ,నల్లబెట్ల లక్ష్మమ్మ, నీల అరుణ, ఒడి రజిత,కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు గర్దాసి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు మంచి చేతి రాతను అలవర్చుకోవాలి

సమ్మర్ క్యాంపులో కౌన్సిలర్ సమ్మద్

నవతెలంగాణ-జనగామ


విద్యార్థులు మంచి చేతిరాతను నేర్చుకోవాలని కౌన్సిలర్ ఎండీ సమ్మద్ విద్యార్థులకు సూచించారు. జనగామ జిల్లా కేంద్రంలో ఎస్ ఆర్ ట్యూషన్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్‌పై సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎస్ఆర్ ట్ టుటోరియల్ అకాడమీ నిర్వాహకులు ఎండీ అన్వర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్‌పై పరీక్ష నిర్వహించి రాత పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో 208వ వార్డు కౌన్సిలర్ సమ్మద్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మంచి వ్రాత నేర్చుకోవడం భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరమన్నారు. చేతి వ్రాతతో పాటు విద్యార్థులు ఇంగ్లీషులో ప్రావీణ్యత సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ ఆర్ ట్యూషన్ అకాడమీ నిర్వాహకులు అనిత, ట్యూషన్ టీచరు జ్యోతి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు సీఎం రేవంత్‌రెడ్డి అండగా నిలిచారని ఆర్ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ మండల గౌరవ అధ్యక్షులు పోగు శ్రీనివాస్ అన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యలను పరిష్కరిస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడంతో శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి అసోసియేషన్ మండల అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల వేణు బిర్రు సోమేశ్వర్‌లతో కలిసి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాపోలు సత్యనారాయణ, రాంబాబు, కుసుమ సోమన్న ,రామ్మూర్తి, శ్రీనివాస్, గజ్జెల్లి వెంకన్న, ఎండీ పాషా, మధు, వల్లాల సురేష్,శ్రీనివాస్ ,నరేష్,కుసుమ సోమ నారాయన, శ్రీకాంత్, పోగు వెంకటరమణ, ఓంకార్ పాల్గొన్నారు.



షిండేను కలిసిన సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కేంద్ర హోం శాఖ మాజీ మంత్రి, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సుశీల్‌కుమార్ షిండే, సీడబ్ల్యూసీ సభ్యురాలు సోలాపూర్ ఎంపీ ప్రణితి షిండేను శుక్రవారం స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్త కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ కొడకండ్ల

మండలంలోని రామేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని పలువుల తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త వాంకుడు సోమని తల్లి వాంకుడు సత్తెమ్మ అనారోగ్యంతో మతి చెందింది.విషయం తెలుసుక్ను కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్‌నాయక్ ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బహిరంగ ప్రదేశాల్లో దూమ, మద్యపానం నిషేధం

పొగాకు నియంత్రణకు అవగాహన సైన్ బోర్డుల ఏర్పాటు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



నిషేధిత గుట్కాలు, పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ సీతారాంతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం (ఎన్టీసీపీ) కింద జిల్లాస్థాయిలో సమన్వయ కమిటీ (డీఎల్సీసీ) అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమాన్ని 2007లో తీసుకొచ్చిందని అన్నారు. ప్రాణాంతకమైన పొగాకు ఉత్పత్తుల వాడకం, ధూమపానం నివారణ, విక్రయాల నిషేధం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, మద్యపానం నిషేధమని తెలిపారు. కిరాణా, పాన్ షాపుల్లో నిషేధిత గుట్కాలు, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వంద మీటర్ల పరిధిలో ప్రతి పాఠశాల వద్ద, ప్రతి గ్రామ పంచాయతీలలో అవగాహన పోస్టర్లను ఏర్పాటు చేయాలని, ఓరియంటేషన్ ప్రోగ్రాంను నిర్వహించాలని సూచించారు. ఎన్సీడీ కింద ఒకరిని నియమించాలని, ప్రతి పాఠశాల వద్ద సాయంత్రాలు, రాత్రుళ్లుపోలీసు పెట్రోలింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ లలో విస్తత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, అవగాహన కల్పించాలని సూచించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ వద్ద బాల కార్మికులు లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మునిసిపల్ కార్యాలయాలు, ప్రతి పాఠశాలను సందర్శించి, ప్రతి వారం నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు. ఎవరైనా ఈ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టరీత్యా కేసులు నమోదు చేసి, జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ.. బస్టాండ్, రైల్వే స్టేషన్, తదితర బహిరంగ ప్రదేశాల్లో పొగాకు నియంత్రణకు సంబంధించిన నిషేధిత అవగాహన సైన్ బోర్డులను పక్కాగా ఏర్పాటు చేయాలని సూచించారు. జువైనల్ జస్టిస్ యాక్ట్ - సెక్షన్ 77 ప్రకారం పొగాకు ఉత్పత్తుల వాడకం, మైనర్లకు డ్రగ్స్ సరఫరా కింద కేసు నమోదు చేసి, రూ. లక్ష జరిమానాతో పాటు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డీఎంహెచ్ఓ హరీష్ రాజ్, డీఆర్డీఓ మొగులప్ప, జీఎం ఇండస్ట్రీస్ మేనేజర్ రమేష్, ప్రోగ్రాం అధికారులు డా. సుధీర్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మీసేవా కేంద్రాల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మీ-సేవా కేంద్రాల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్ అన్నారు. సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ జిల్లాలోని మీ-సేవా కేంద్రాల యజమానులు, ఆపరేటర్‌లతో శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీ-సేవా కేంద్రాల్లో అధిక ఛార్జీలు వసూలు చేయొద్దని, కేంద్రాలకు వచ్చిన సభ్యులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ఆదేశించారు. ఎవరికి కేటాయించిన చిరునామాలలో మాత్రమే వారు కేంద్రాలను నడపాలని సూచించారు. రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్‌ల జారీ, తదితర వసూళ్లలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే, ఎవరైనా ఈ నిబంధనలను అతిక్రమించి అవకతవకలకు పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్ష సమావేశంలో ఈ జిల్లా మేనేజర్ దుర్గా రావు, తెలంగాణ స్టేట్ టెక్నికల్ సర్వీసెస్ జిల్లా మేనేజర్ రాజు, తెలంగాణ స్టేట్ ఆన్లైన్ సర్వీసెస్ మేనేజర్ రాకేష్, మీసేవా కేంద్రాల యజమానులు, ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

మూడో విడత ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలి

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

నవతెలంగాణ జనగామ



పట్టణంలోని మూడో విడత ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు.శుక్రవారం మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ జనగామ పట్టణంలోని మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వగా లబ్ధిదారులు అందులో రేకులతో ఇల్లు నిర్మించుకున్నారన్నారు. రేకులతో ఇల్లు నిర్మించుకున్న వారికి మున్సిపల్ అధికారులు ఇంటి నెంబర్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రెక్క ఆడితేనే కానీ డొక్కాడని స్థితిలో ఉండి కాయ కష్టం చేసి నిరుపేదలు చిన్న ఇండ్లు కట్టుకున్నారు అన్నారు. కానీ అందులో ఉందామంటే కరెంటు సౌకర్యం లేదన్నారు. మూడో విడత ఇందిరమ్మ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి రోడ్లు వేయాలని అన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు లబ్ధిదారులకు ఇంటి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పేద ప్రజలకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని లేకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరుపేద ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను సమీకరించి పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోజిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, ఇందిరమ్మ లబ్ధిదారుల అధ్యక్షులు కళ్యాణం లింగం, పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లలిత, ఎర్ర రజిత, మున్సిపట్ల జయ, కొమ్ముగళ్ల మణి, బండ రమాదేవి, ఏనుగుల కమల, సౌందర్య, కొన్ని శాంత, రమ, సుధాకర్, అండాలు, బాలస్వామి, ఎండి మైవెళ్లి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్‌ల పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడుతునరని సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ చైతన్యం కావాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి ప్రజలకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని గూడూరులో జాగతి పోలీస్ కళాబందం ఆధ్వర్యంలో కళా ప్రదర్శన నిర్వహించి మూఢ నమ్మకాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు తదితర వాటిపై కళా ప్రదర్శన నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎస్సై మోడం సాయి ప్రసన్నకుమార్‌తో కలిసి సీఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాలకు యువత బానిస కాకూడదని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. బాల్యవివాహాలు చేయరాదని, బాల కార్మికులతో పనులు చేయించరాదని తెలిపారు.గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు సంభవించిన 100కు డయల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించి ఎలాంటి అనుమానాలు ఉన్న 1930 సైబర్ టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యాకూబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, గ్రామస్తులు చిక్కుడు రాములు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



తెలంగాణ విజయడైరీ పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రగతిభవన్ జరిగిన ప్రజావాణిలో పాడి రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ సాదం రమేష్, కో కన్వీనర్ ఇమ్మడి శ్రీనివాస్ కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షలపైన పాడిరైతులు విజయడైరీపై ఆధారపడి బతుకుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం 2020జనవరి నెల నుండి రూ.4 ఇన్సెంటివ్ బకాయిలు ఇవ్వకుండా పాడిరైతులకు లేనిపోనీ ఆశలు పెట్టారని, బిల్లులన్నింటిని పెండింగ్ పెట్టారని అన్నారు. గతంలో పాడిరైతులు పొందిన రుణాలు చెల్లించలేక భారం పడుతుందని అన్నారు. పాడిరైతులమంతా ఆందోళన చేసినప్పటికీ అధికారులు బకాయిలు చెల్లిస్తామని హామీలిచ్చి నేటికీ అమలు చేయలేదని అన్నారు. తక్షణమే స్పందించి పాడిరైతుల సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉల్లిబోయిన సునీల్, తెల్లగొర్ల శ్రీనివాస్ రావు, సొక్కం రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం చందసాని స్వరూప-రాములు వడ్లకొండ వాస్తవ్యులు తమ వంతు సహాయంగా విరాళంగా రూ10,116లు ఆలయ నిర్వాహణ కమిటీకి అందజేశారు.మండలంలోని ఏనుగల్‌లో నూతనంగా నిర్మిస్తున్న భక్తాంజనేయ ఆలయ నిర్మాణానికి అరిగెల సంధ్య-రామకష్ణ తమ వంతు విరాళంగా రూ.20016లు అందజేశారు.

అదే గ్రామానికి చెందిన భూక్యా గోపమ్మ-రవి దంపతులు తమవంతు విరాళంగా రూ.10,016లు ఆలయ కమిటీ నిర్వాహకులకు స్వచ్ఛందంగా అందజేశారు.ఈ కార్యక్రమం లో గూడ నరేందర్ స్థానికులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను పరిష్కరించాలి

భూముల మార్కెట్ విలువ నివేదికను సమర్పించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, జిల్లా హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, జనగామ జిల్లాల కలెక్టర్లతో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలోని సమీకత కలెక్టరేట్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, ఈడీఎం దుర్గా రావు, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

హనుమకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, ఎంపీ కడియం కావ్యని శుక్రవారం మండలంలోని సిరిపురం గ్రామ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



గోవులను గోశాలకు అప్పగింత

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నవాబుపేట అంగడి నుంచి అక్రమంగా తరలిస్తున్న గోవులను శుక్రవారం నెల్లుట్ల గ్రామం వద్ద అడ్డుకొని రాజాపేట మండలం చల్లూరు గోశాలకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యకులు ఆంజనేయులు,కొమ్మురాజు సందీప్, హిందూ వాహిని నాయకులు అజయ్, నగేష్, రాకేష్, శ్రీకాంత్, పవన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని, రక్తదానంపై అపోహలు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కళ్లెం గ్రామంలో ఛత్రపతి శివాజీ పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాన దినోత్సవం పురస్కరించుకొని రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు, ఆపరేషన్లు, ప్రసూతిలకు ఎంతో అవసరం ఉందని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్త రక్తం వస్తుందని అపోహలు నమ్మవద్దని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు సంఘాలు, సామాజిక సేవ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఛత్రపతి శివాజీ పౌండేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్ హెచ్ఓ హరీష్‌రాజ్, తహశీల్దార్ వినయలత, ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కరుణాకర్ రాజు, రక్తదానం అధికారిణి దివ్య, వైద్య సిబ్బంది పౌండేషన్ సభ్యులు శ్రవణ్ కుమార్, మల్లేశ్, మహేష్, రవి శ్రీరామ్,రాజు , హరీష్, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

ఉత్తమ రక్తదానం దాత మల్లేశంకు సన్మానం

మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త ఉత్తమ రక్తదాన దాత డోనర్ చెన్నూర్ మల్లేశం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ శుక్రవారం సన్మానించి అభినందనలు తెలిపారు. మండలంలోని కళ్లెం గ్రామంలో ప్రపంచ రక్తదాన దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని షీల్డ్ శాల్వా మెమోటోతో సన్మానించారు.

రాష్ట్ర ఫిషర్మేమెన్ చైర్మన్ సాయికుమార్ కలిసిన నాయకులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఫిషర్మేమెన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్‌కుమార్, సీనియర్ నాయకులు దామెర నాగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వర్కర్స్ కమిటీ జిల్లా కార్యదర్శిగా సుధాకర్

నవతెలంగాణ కాశిబుగ్గ

జాతీయ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా 14వ డివిజన్ ఏనుమాముల ప్రాంతానికి చెందిన కోగిల సుధాకర్ నియమితులయ్యారు. శుక్రవారం నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ ఫౌండర్, జాతీయ అధ్యక్షుడు గుల్విందర్ మెహతా ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వర్కర్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ షబ్బీర్ అలీ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్‌అలీ మాట్లాడుతూ సుధాకర్ గత 20ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ అభివద్ధి కోసం చేసిన కషిని గుర్తించి పదవి అప్పగించినట్టు తెలిపారు.కాగా తనపై నమ్మకంతో పదవి అప్పగించిన వర్కర్స్ కమిటీ జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు గుల్విందర్ మెహతా, షబ్బీర్ అలీ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, వర్కర్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు అడుప మహేష్‌కు సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి జిల్లా వైద్యఆరోగ్యశాఖ, విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని వైద్య ఆరోగ్య విద్యాశాఖ అధికారుల సమన్వయంతో పనిచేసి విజయవంతంగా నిర్వహించాలన్నారు. 20న ఏదైనా కారణాలతో మిగిలిపోయిన చిన్నారులకు 27న మాపప్ డేరోజున వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ బి.కళావతిబాయి మాట్లాడుతూ 1-19 ఏళ్ల పిల్లలకు మాత్రలు వేయబడుతుందని, ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరంలో పిల్లలకి సగం మాత్ర, రెండు నుంచి 19 సంవత్సరాలు పిల్లలందరికీ పూర్తి మాత్రగా డోస్ ఇవ్వబడుతుందని, ఇది నమిలి మింగాలని, ఎట్టి పరిస్థితుల్లో పిల్లలు మాత్రలను ఇంటికి తీసుకెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్య క్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ నర్మద, డాక్టర్ అంబరీష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ, ప్రోగ్రామ్ ఆఫీసర్స్, జిల్లా వైద్య,విద్యా సంక్షేమశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలో చేర్పించి ఊరిబడిని కాపాడండి

- తొర్రూరు ఎంపీడీవో సిలార్ సాహెబ్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రభుత్వ బడిలో చేర్పించండి.. ఊరిబడిని కాపాడండి...అని ఎంపీడీవో సిలార్ సాహెబ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వ పాఠశాలలో నూతన విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల శాశ్వత విద్యా దాత మొగుళ్ల వెంకటేశ్వర్లు కుమారులైన మొగుళ్ల అఖిల్, ఆకాష్ సోదరులు విద్యార్థులకు అందించిన పలకలు, బలపాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మండల సూపరింటెండెంట్ గోపాల్, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ రేణుక, హెచ్ఎం స్వాతి, గ్రామ కార్యదర్శి సిహెచ్.సుమన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎస్.మాధవి, విఓఏ రజిత, ఎస్ హెచ్‌జీల ప్రతినిధులు కవిత, స్వప్న, ఉపాధ్యాయురాలు హారిక, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరీక్షలతో 'ఆశ'లకు లాభం ఏంటో స్పష్టం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఆశా కార్యకర్తలకు పరీక్షలు పెట్టే నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరుతూ నిర్వహించిన ధర్నా గురించి ప్రభుత్వం, వైద్యాధికారి వివరణ ఇస్తూ ఆశలకు పరీక్ష పై భయాందోళన చెందావద్దని ఆశలు పరీక్ష రాయడం రాకపోవడం వల్ల ఇష్టమని చెప్పారని పరీక్ష రాయడం వలన ఆశాలకు కలిగే లాభాలు ఏంటో రాయకపోవడం వల్ల వచ్చే నష్టమేంటో చెప్పాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. ఆశాలకు పరీక్ష పెట్టడం ద్వారా కొత్తగా ఆశాల జ్ఞాపకశక్తిని, 33 సంవత్సరాల అనుభవం తర్వాత మళ్లీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదు అన్నారు ఆశలకు పరీక్ష పెట్టి ప్రభుత్వ ఇచ్చే సర్టిఫికెట్ వల్ల ఆశా కార్యకర్తలకు కలిగే లాభాల గురించి ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యూలర్ లో ఏమీలేవన్నారు. ఆ సర్క్యులర్ లో ప్రమోషన్ గాని, ఇతర సౌకర్యాల గురించి గాని ఏమి పొందుపరచలేదు అని పరీక్షలో ఫెయిల్ అయిన వారిని, అసలు పరీక్ష రాయలేని అశాల గురించి నిర్దిష్టంగా సర్క్యులర్ లో ప్రస్తావించలేదన్నారు. కేవలం పరీక్షలో మరలజ్ఞాపకశక్తిని నిరూపించుకుంటే సర్టిఫికెట్‌కు రూ.5 వేలు ఇస్తామని తెలియజేశారు ఉన్నారు. ఆశాల న్యాయమైన కనీస వేతనం రూ.26 వేల గురించి, ఫిక్స్ వేతనం, పిఎఫ్ ఈఎస్ఐ తదితర సౌకర్యాల ప్రస్తావన లేకుండా ఉత్తీర్ణులైతే కేవలం 5 వేలు భిక్ష వేస్తామనడం అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరీక్ష పెట్టే నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరారు.

రైతులకు కొత్తగా పంట రుణాలు ఇవ్వాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

రైతుల పంట రుణాలు పాతవి మాఫీ చేసి వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలి అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపుసుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కురవి మండల కేంద్రంలో తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సుధాకర్ మాట్లాడుతూ వ్యవసాయ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున రైతులకు ఉన్న పాత రుణాలను మాఫీచేసి కొత్తగా పంట రుణాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల నాయకులు కొండ బత్తుల వెంకన్న, కట్ల కృష్ణయ్య, బత్తిని వీరభద్రం, ఇరుగు సత్యం, దివ్యాంగుల సంఘం నాయకులు బత్తిని వెంకన్న, గూగులోతు బిచ్చ నాయక్, చిలకమ్మా, బానోత్ సునీత, లూనావత్ శంకర్, బానోత్ సాల్కి, శిరసాని రాజన్న పాల్గొన్నారు.

రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలి

తొర్రూరు : రైతుల పంట రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూర్ మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎస్‌బీఐ బ్యాంక్ ముందు నిరసన కార్యక్రమం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బొల్లం అశోక్, తాళ్ల వెంకటేశ్వర్లు, రాపోలు వీరన్న, ధరావత్ యాకన్న, వెంకన్న, నక్క ప్రశాంత్, గుంటుక బొందయ్య, రాములు, ఎల్లయ్య, వెంకన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా పెట్టాం

- డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్

నవతెలంగాణ-మరిపెడ

ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా దావఖానలు నడుపుతున్న వారిపై నిఘా పెట్టామని వారిపై చర్యలు తీసుకుంటామని, ఒకపక్క తనిఖీలు చేస్తుండగా మరో పక్క కొంతమంది తాళాలు వేసి ఉన్నాయని, తొర్రూర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్ అన్నారు. శుక్రవారం మరిపెడ పీహెచ్‌సీలో నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశానికి హాజరైన మురళీధర్ స్థానిక డాక్టర్లతో కలిసి ప్రైవేట్ హాస్పటళ్లలో తనిఖీలు చేయగా, సమాచారం తెలుసుకున్న కొంతమంది ఆర్ఎంపీలు తాళాలు వేసి పారిపోయారని తెలిపారు. జిల్లా రిజిస్ట్రేషన్ అనుమతి లేకుండా ఉన్న హాస్పటల్లో వెంటనే పర్మిషన్ తీసుకోవాలని కోరారు. ఆర్ఎంపీలు పీఎంపీలు కేవలం ప్రథమ చికిత్సలు మాత్రమే చేయాలని సూచించారు. మేము పెద్ద డాక్టర్లు అంటూ ఇంజక్షన్ వేసి గ్లూకోస్ బాటిల్లు ఎక్కిస్తున్నారని ఎవరి అనుమతితో ఇలా చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. తొర్రూర్ సబ్ డివిజన్ పరిధిలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు దావఖాన నిర్వాహకులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపమాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్ రెడ్డి, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకరెడ్డి, కష్ణ, మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవినాయక్, హెల్త్ సూపర్వైజర్లు, హాస్పటల్ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- సీసీఎల్ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్
- భూముల మార్కెట్ విలువపై నివేదికలు అందించాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తహశీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించాలన్నారు. మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను సమీక్షించుకోవాలని అధికంగా పెండింగ్‌లో ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని ఆయన సూచించారు. ధరణి వెబ్ సైట్ సంబంధించి జిఎల్ఎం, టిఎం33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని కొన్ని సమస్యలు తహశీల్దార్ స్థాయిలో, మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని కమీషనర్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని కోసం జిల్లాలో భూముల మార్కెట్‌విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని, మార్కెట్ విలువ నమోదులో ఎక్కడా స్థానికంగా ఎటువంటి వివాదాలురాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. సీసీఎల్ఏ నుంచి జిల్లా కలెక్టర్లకు రిటర్న్‌వచ్చిన దరఖాస్తులలో అధికంగా ఆర్ఎస్ఆర్ దరఖాస్తులు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు జతచేయని దరఖాస్తులు ఉంటాయన్నారు. ఆర్ఎస్ఆర్ దరఖాస్తులలో తప్పుడు ఎంట్రీ జరిగిందా ధ్రువీకరించి, తప్పుడు ఎంట్రీని తొలగించి , ఆర్ఎస్ఆర్ సవరణకు రిపోర్టుతో సహా దరఖాస్తులు పంపాలని కలెక్టర్లకు సీసీఎల్ ఏ కమీషనర్ సూచించారు.

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారుల, తహశీల్దార్‌ల స్థాయిల్లో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రతి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలోపెండింగ్ ధరణి దరఖాస్తులను స్కానింగ్ చేసేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధం చేసుకోవాలని, మండలంలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు రోజువారి లక్ష్యాలను కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓలు ఎల్.అలివేలు, నరసింహారావు కలెక్టరేట్ పర్యవేక్షకులు భద్రకాళి, రమణి, వివిధ మండలాల తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల మృతి







- లారీ బోల్తా కొట్టడం వల్లే ప్రమాదం
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ
- బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-గూడూరు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున 6 గంటలకు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. లారీ డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంగా నడపడం వల్ల లారీ బోల్తా కొట్టి రోడ్డు పక్కనే టీతాగుతున్న ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల ప్రాణాలు కోల్పోయినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో గూడూరు పోలీసు స్టేషన్‌లో సీఐ గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న దనసరి పాపారావు (35) కాగా మరొకరు ములుగు జిల్లాలో సీఆర్‌టీగా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు చుంచ దేవేందర్ (35) ఉన్నారు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మచ్చెర్ల గ్రామానికి చెందిన చుంచ దేవేందర్ ములుగు జిల్లా మంగపేట మండలంలో సీఆర్‌టీగా పనిచేస్తున్నాడు. మట్టెవాడ గ్రామపంచాయతీ కొంగరగిద్దకు చెందిన దనసరి పాపారావు గూడూరు పోలీసు స్టేషన్‌లో సీఐ గన్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం తెల్లవారు ఝామున సీఐ గన్‌మెన్ దనసరి పాపారావు తన ద్విచక్రవాహనంపై విధులకు హాజరయ్యేందుకు గూడూరు పోలీసు స్టేషన్‌కు బయలుదేరాడు. ఈ క్రమంలోనే మార్గమధ్యలో మచ్చర్ల స్టేజి వద్ద బస్సుకోసం వేచి ఉన్న దేవేందర్‌ను తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని గూడూరు మండల కేంద్రం వద్దకు చేరారు.

వీరిరువురు గూ డూరు బస్టాండ్ సమీపంలో ద్విచక్రవాహనాన్ని నిలిపి టీ తాగుతున్న క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం నుండి జామాయిల్ కర్రల లోడుతో బల్లార్షకు వెళుతున్న లారీ అతి వేగంతో జాతీయ రహదారి 365 రోడ్డుపై గూడూరు ప్రధాన కూడలి మూలమలుపు వద్ద అదుపుతప్పి పల్టీ కొట్టింది. దీంతో లారీలో ఉన్న జామాయిల్ కర్రలు దేవేందర్, పాపారావుల మీద పడడంతో ఘటనా స్థలంలోనే వారు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ నగేష్ పోలీసు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం ఘటన మండలంలో దావనంలో వ్యాపించడంతో ప్రజలు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపించారు. దీంతో జాతీయ రహదారికిరువైపులా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో పోలీసులు రెండు జేసీబీల సహకారంతో కర్రలను పక్కకు జరిపి మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటనతో మచ్చర్ల, కొంగరగిద్ద రెండు గ్రామాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతులకు చిన్నపిల్లలు ఉండడంతో ఇరుకుటుంబాల సభ్యులు, బంధువుల ఆర్తనాదాలు గ్రామస్తులను కలిచివేశాయి. ఇరు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్తులు జాతీయ రహదారిపై బైఠాయించడంతో పోలీసులు వారిని శాంతింపజేసి న్యాయంజరిగేలా చూస్తామని హామీఇవ్వడంతో ఆందోళనను విరమించారు.

ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ ...

గూడూరులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన వివరాలను తెలుసుకున్న మహబూబాబాద్ ఎస్పీ సుదీర్‌రామ్నాథ్‌కేకన్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తక్షణమే సహాక చర్యలు ముమ్మరం చేయాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించడంతో పోలీసులు అప్రమత్తమై సహాయక చర్యలను వేగవంతం చేసి మృతదేహాలను వెలికితీసి బంధువులకు అప్పగించారు. కాగా పాపారావు అంత్యక్రియలు పోలీసు లాంఛనాలతో జరిగాయి.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రమాద ఘటన తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ ఘటన స్థలానికి చేరుకొని మృతుల కుటుంబాలను పరమార్శించి సానుభూతి తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తరలించిన మృతదేహాలను సందర్శించి ఆసుపత్రి సిబ్బందిని పోస్టుమార్టం సత్వరమే పూర్తి చేసి కుటుంబ సభ్యులకు అప్పగించాలని వైద్యులను కోరారు. కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపారు. రోడ్డు ప్రమాద ఘటన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను పొట్టనపెట్టుకోవడం విచారకరమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టి వెంకన్న, జిల్లా నాయకులు వాంకుడోత్ కొమ్మాలు, స్థానిక నాయకులు, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు.

పరీక్షపై ఆశ కార్యకర్తలు ఆందోళన చెందవద్దు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆశా కార్యకర్త లకు ప్రత్యేక పరీక్ష నిర్వహణపై ఆశాలు, ఫెసిలిటే టర్లు అపోహలు వీడాలని, భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని డీఎంహెచ్ఓ బి.కళావతిబాయి అన్నారు. కలెక్టరేట్ ముందు ఆశాకార్యకర్తలకు పరీక్ష నిర్ణయాన్ని రద్దు చేయాలని ఆశాకార్యకర్తలు ధర్నా నిర్వహించారని 'నవ తెలంగాణ' పత్రికలో ప్రచురితమైందని దానికి సంబంధించి డిఎంఅండ్ హెచ్ఓ వివరణ ఇచ్చారు. అందుకు సంబంధించి ఎన్ఐఓఎస్ ధ్రువీకరణకు సంబంధిం చిన వాస్తవ సమాచారాన్ని అందిస్తున్నామన్నారు. ఆశ అనగా (అక్రిడేటెడ్ సోషల్ హెల్త్ యాక్టివిటీస్) కార్యకర్తల ఫెసిలిటేటర్ల సర్టిఫికేషన్ అనేది ఆశా కార్యకర్తల యోగ్యత, వృత్తిపరమైన విశ్వసనీయత పెంపొందించడానికి రూపొందించినదనిఇది భారత ప్రభుత్వ కార్యక్రమం అని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ఇన్ (ఎన్ఐఓఎస్)2014 నుండి ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నేషనల్ హెల్త్ సిస్టం రిసోర్స్ సెంటర్ తో త్రైపాక్షిక ఒప్పందము ఏర్పాటు కింద ఈ సర్టిఫికేషన్ నిర్వహిస్తుందని తెలిపారు. పరీక్ష రాయడానికి ప్రతి ఆశ వర్కర్, ఫెసిలిటేటర్ కు ఇప్పటికే శిక్షణ పొందిన ప్రస్తుతం మ్యాడ్యూలకుమించి అదనపు ప్రత్యేక శిక్షణ అవసరం లేదన్నారు. ఈ మేరకు జిల్లాలో ఆశా కార్యకర్తలకు పరీక్ష తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నవారు మాత్రమే తమ పేర్లను అందించి పరీక్షకు హాజరు కావచ్చని తెలంగాణ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖస్పష్టం చేసిందని తెలిపారు. ఈ పరీక్ష, ధృవీకరణను వ్యతిరేకిస్తున్న వ్యక్తులు ఆందోళన మేము అర్థం చేసుకున్నప్పటికీ ఆశా కార్యకర్త లు ఫెసిలిటేటర్లు అనవసరమైన భయాలను అపోహలను తొలగించుకోవాలని స్పష్టం చేశారు. ఈ పరీక్ష రాయకుండా ఉన్న ఆశలను ఉద్యోగం నుంచి తీసివేస్తారని ఆపోహ భయం అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆశా కార్యకర్తలకు ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వడం కోసం ఈ ప్రకటన జారీ చేస్తున్నట్టు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-పెద్దవంగర

గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కషి చేస్తామని పెద్దవంగర గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీఓ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమలతో పాటుగా ప్రజలు సైతం గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్, గ్రామపంచాయతీల నిధులతో గ్రామంలో మరిన్ని అభివద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. గ్రామాల్లో పలు ఫార్మేషన్ రోడ్లకు తీర్మానం చేసినట్లు తెలిపారు. పల్లె దావఖాన వైద్యాధికారి మహిపాల్ మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

రాబోయే వర్షాకాలం న దష్టిలో ఉంచుకుని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకన్న, ఏఎన్ఎం హరిత, ఆశ కార్యకర్తలు కవిత, సునీత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే అందించాలని సీఐటీ యూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్ సెంటర్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో బాలరాజుకు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు సుమారు 3 నెలల నుంచి 12 నెలల వరకు జీతాలు రాక ఆకలితో అలమటిస్తున్నారన్నారు. విద్యారంగానికి కోట్లాది రూపాయల బడ్జెట్‌ను కేటాయిస్తున్న ప్రభుత్వం స్కావెంజర్‌లను నియమించుకోక పోవడం శోచనీయమన్నారు. పాఠశాల, మరుగుదొడ్ల గ్రామపంచాయతీ సిబ్బందిచే చేయించడం సరికాదని ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మిక వర్కర్ యూనియన్ మండల అధ్యక్షుడు మారబోయిన శ్రీనివాస్, కార్యదర్శి బొల్లం ఎల్లయ్య, ఉపాధ్యక్షులు తుల ఎల్లయ్య, భాష వెంకన్న, నరసయ్య, కృష్ణ, వెంకన్న, విజయ , శ్రావణి, సుభాన్, వీరస్వామి, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాసం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం సింగారంలో పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపియు పిఎస్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించినట్లు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జి.చంద్రమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కొత్తలలిత, ఉపాధ్యాయులు బానోతు హరినాయక్, బి.రాంజీ, సిహెచ్.వెంకటరమణ, ఎ.మమత, జి.వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసులు, అంగన్వాడీ టీచర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రూ.11 కోట్లకు ఐపీ పెట్టిన కిరాణా షాప్ వ్యాపారి

- దిక్కుతోచని స్థితిలో బాధితులు



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో కిరాణా షాపు నిర్వహిస్తున్న ఓ వ్యాపారి కుటుంబంతో సహా ఉడయించి, సుమారు 11కోట్ల మేర అప్పు చేసి ఐపీ పెట్టి అప్పు ఇచ్చిన వారికి శుక్రవారం నోటీసులను జారీ చేశారు. మండల కేంద్రంలోని గాంధీసెంటర్ సమీపంలో కిరాణా షాప్, రియల్‌ఎస్టేట్ వ్యాపారి స్థానికులకు మాయ మాటలతో నమ్మించి సుమారుగా రూ.11 కోట్లను బాధితుల నుంచి అప్పుగా తీసుకొని కుటుంబంతో సహా ఉడాయించడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని కైరంకొండ గణేష్ వారి కుటుంబీకులు గత 65 ఏళ్లుగా కిరాణం నడిపిస్తూ వారి అవసరాల కోసం స్థానికులను, శ్రేయోభి లాషులను, స్నేహితులకు వద్ద నుంచి భారీ మొత్తంలో కోట్ల రూపాయలు వడ్డీలకు తీసుకొని దైవ దర్శనం కోసం వెళ్తున్నట్లు స్థానికులకు తెలిపి ఈనెల 9 నుంచి షాప్ సెంటర్ కి తాళాలు వేసి వెళ్లిపోయారు. షాపుకు తాళాలు వేసి ఉండడంతో అనుమానం వచ్చిన స్థానికులు ఆరా తీయగా కుటుంబంతో సహా వెళ్లినట్లు సమాచారం తెలుసుకున్నారు. దీంతో రోజులు గడుస్తున్నా ఆవ్యాపారి రాకపోవడం, ఫోన్లు కలవకపోవడంతో బాధితుల నుంచి తీసుకున్న డబ్బులకు రాసి ఇచ్చిన నోట్ల ఆధారంగా అప్పులు ఇచ్చినట్లు పలువురు బాధితులు మండలంలో చర్చించుకున్నారు. దీనికి సంబంధించి అప్పులు ఇచ్చిన వారందరికీ శుక్రవారం నోటీసులు జారీఅయ్యాయి. వ్యాపార రీత్యా అధిక వడ్డీలకు డబ్బులు తీసుకొని నష్టపోయినట్లు అందుకోసం ఐపి పెట్టి తాను డబ్బులు తీర్చలేనని నోటీసుల ద్వారా బాధితులకు తెలియజేయడం జరిగింది. దీంతో లక్షల రూపాయలు ఇచ్చిన బాధితులు ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గతంలో కూడా ఐకెపిలో వివోఏగా పనిచేసిన జానకి రెడ్డి అనే మహిళ మండలంలో మహిళల నుంచి సుమారు 3 కోట్ల మేర డబ్బులు అప్పుగా తీసుకొని పారారు కావడం జరిగింది.

గుడుంబా తయారీదారులపై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

అక్రమంగా నాటు సారా కలిగి ఉన్న ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు. మండలంలోని బుద్ధారం తండ గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇదే గ్రామానికి చెందిన వాంకుడోత్ భారతీ,వాంకుడోత్ తార అనే ఇద్దరు మహిళలు తమ ఇంటి వద్ద ప్రభుత్వం నిషేధించిన నాటు సారా 13 లీటర్లు,200 లీటర్ల బెల్లం పానకాన్ని కలిగి ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అప్పన్నహస్తం కోసం ఎంటెక్ విద్యార్థి ఎదురు చూపు

నవతెలంగాణ -తాడ్వాయి

నిరుపేద కుటుంబంలో పుట్టాడు. చదువులన్నీ ప్రభుత్వ పాఠశాలలోనే పూర్తి చేశాడు. లక్షలు పెడితే గాని లభించని నీట్ కర్నాటక (రౌండ్ వన్‌లో) సివిల్ ఇంజినీర్ సీటు కృషికి పట్టుదలకు ఇట్టే వరించింది. కానీ, తన కుటుంబానికి ఉన్న ఆర్థిక పరిస్థితులు మాత్రం సంకెళ్లగా మారాయి. తాను చదువుతానో లేదో అని బెంగ ప్రారంభం నుండి మొదలైంది. ఎవరైనా దాతలు తన చదువుకు అప్పన్న హస్తం అందిస్తారని ఎదురుచూపులు చూస్తున్నాడు. వివరాల్లోకి వెళితే... ములుగు జిల్లా తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామ పంచాయతీ పరిధి కొత్తూరు(జంపంగవాయి) గ్రామానికి చెందిన





అనుముల శ్రీకాంత్ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి, తల్లితో కూలీ, నాలి పనులు చేసుకుంటూ డబ్బులను పోగు చేసుకుని చదువుకున్నాడు. ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాల్లో ర్యాంక్ సాధించాడు. ఆల్ ఇండియా లెవెల్ లో 2790 ర్యాంకు సాధించి, 'నీట్' కర్ణాటకలో సీటు సంపాదించాడు. శ్రీకాంత్‌కు మాత్రం ఒకపక్క సంతోషం, మరోపక్క ఆందోళన .. చదువు కొనసాగింపుపై బెంగ వెంటాడుతూనే ఉంది. తన కుమారుడు చదువు కొనసాగింపునకు దాతలు చేయూతనందించాలని విద్యార్థితోపాటు, విద్యార్థి కుటుంబీకులు వేడుకుంటున్నారు.



మోరంచవాగు ముంపు ప్రాంతాలను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ-గణపురం

మోరంచవాగు పరిసరాలలో సాగవుతున్న పంటలు వరద ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శుక్రవారం జెన్కో సీఈ, సింగరేణి అధికారులతో కలిసి మండలంలోని దుబ్బపల్లి శివారు మోరంచవాగు పరిసరాలు ముంపునకు గురయ్యే పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం జులై లో వచ్చిన భారీ వర్షాల కారణంగా మోరంచపల్లి గ్రామం మునిగిపోయి, భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ సంవత్సరం అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జెన్కో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఏటా ముంపునకు కారణమవుతున్న సమీపంలోని జామాయిల్ తోటను పూర్తిగా తొలగించాలన్నారు. మోరంచవాగులో వెంటనే పూడిక తీత పనులు చేపట్టాలని ఆదేశించారు. మోరంచవాగును శుభ్రపరచాలని, నీళ్ల వేగంగా వెళ్లేందుకు వాగును విస్తరించాలని సూచించారు. జెన్కో యాష్ పాండ్ దగ్గర నిర్మించిన కాలువను విస్తరించాలని, సంబంధిత పనులకు ఉత్తర్వులు మంజూరు చేస్తామన్నారు. వారం రోజులలోగా పనులు ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ నిధుల దుర్వినియోగంపై విచారణ

అవినీతిని బయటపెట్టాలి : గ్రామస్తులు

నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్ భూపాలపల్లి చిట్యాల మండలం నవాబుపేట గ్రామంలో ఉపాధిహామీలో నిధులు దుర్వినియోగమైనట్లు గత కొద్ది రోజుల క్రితం గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు డీఆర్డీఏ పిడి నరేష్, ఎంపీడీవో జయశ్రీ శుక్రవారం నవాబు పేట గ్రామపంచాయతీ భవనంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధికారికి పేర్కొన్న వివరాల్లో ఉపాధిహామీ కూలీ పని చేయని వాళ్ళు గ్రామంలో లేనివారు అకౌంట్లో డబ్బులు వేసినట్లు తెలిపారు. పని చేయని వారి అకౌంట్లో రోజుకి రూ.300, పనిచేసిన వారి అకౌంట్లో రూ.150 పడినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అధిక మొత్తంలో పనులు చేయని వారి అకౌంట్లోకి డబ్బులు జమయ్యాయని అన్నారు. సుమారు రూ.20 లక్షల అవినీతి జరిగినట్లు తెలిపారు. అవినీతి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఫిర్యాదు దారుల నుండి తీసుకున్న వివరాల విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నట్లు డిఆర్‌డిఓ తెలిపారు. ఏపీవో అలీమ్ పాష, తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ హెూం గార్డుకు సన్మానం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలకేంద్రంలోని పోలిస్ స్టేషన్ హోమ్ గార్డు ఇటీవల పదవీ విరమణ పొందిన నాగంపల్లి నారాయణ స్వామి దంపతులను శుక్రవారం స్థానిక పోలిస్ స్టేషన్‌లో సీఐ మల్లేష్ యాదవ్, ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో తోటి పోలీసులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లా డుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పని సరి అన్నారు. విధుల్లో ఆలసత్వం వహించకుండా ఉద్యోగ ధర్మం పాటిస్తూ విధులు నిర్వర్తిం చాలన్నారు. నారాయణ స్వామి చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై లు ప్రకాష్, వెంకట రత్నం, హెూంగార్డు రాష్ట్ర అధ్యక్షులు అశోక్, జిల్లా అధ్యక్షులు మొగిలి,గౌరవ అధ్యక్షులు ముత్యాల మొగిలి, ప్రధాన కార్యదర్శి సీతారాం నాయక్, ప్రసాద్, శ్రీను, రమేష్, రవి, వినోద్, కిరణ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుతో భాషోపాధ్యాయులకు న్యాయం

నవతెలంగాణ - ములుగు

తెలుగు, హిందీ, పీఈటీ ఉపాధ్యాయుల పదోన్నతులకు వ్యతిరేకంగా వేసిన కేసును శుక్రవారం సుప్రీం కోర్టు కొట్టివేయ్యడంతో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ములు గు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో స్వీట్లు పంచి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పాణినికి స్వీటుల అందజేశారు. అనం తరం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి జట్టి సుభాష్ మాట్లాడుతూ... సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో దశబ్దాలుగా పండితులు చేస్తున్న పోరాటానికి న్యాయం జరిగిందన్నారు.ఈ విజయం ప్రతి భాషపండితుడి విజయంగా భావిస్తున్నామని అన్నారు. తమ పోరాటానికి మద్దతు ఇచ్చిన ఇతర సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలస్యం చేయకుండా పండితులకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి, పాడ్య రవి, మమత,శ్రీలక్ష్మి,సునీత, సంధ్యారాణి పాల్గొన్నారు.

కాళేశ్వరం అంతర్రాష్ట్ర వంతెన వద్ద

• పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పోలీసులు అలర్ట్ అయ్యారు. ములుగు జిల్లాలో మావోయిస్టుల దుశ్చర్య నేపథ్యంలో కాళేశ్వరం అంతరాష్ట్ర వంతెన చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇరు రాష్ట్రాల నుండి రాకపోకలు కొనసాగిస్తున్న వాహనాలను తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనుమానితులను విచారించి వదిలిపెట్టారు. సమాచారం మాకు-బహుమతి మీకు అనే మావోయిస్టుల ఫొటోలతో కూడిన కరపత్రాలను ప్రయాణికులకు చూపిస్తూ అవగాహన కల్పించాఉరు. మావోయిస్టుల సమాచారం తెలియజేస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని, నగదు బహుమతి అందజేస్తామని ఎస్సై భవాని సేన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పి పోలీసులు ఉన్నారు.

పేదల పక్షాన నిలబడేది ఎర్రజెండానే...

- బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా పోరాడాలి
- ప్రజల హక్కుల కోసం ఉద్యమించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్
- జిల్లాలో రాజకీయ శిక్షణా తరగతులు

నవతెలంగాణ-భూపాలపల్లి





1957 నుండి నేటి వరకు ప్రజల పక్షాన నిలబడేది ఎర్రజెండానే అని, నిరంతరం బూర్జువ పార్టీలకు వ్యతిరేకంగా పోరాడాలని, ప్రజల హక్కుల కోసం ఉద్యమించాలని, పార్టీ కార్యకర్త ఓ ప్రత్యేక గుర్తింపు పొంది సమాజంలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షనా తరగతుల్లో ఆయన మాట్లాడారు. అంతకుముందు పార్టీ సీనియర్ నాయకులు వెలిశెట్టి రాజయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అధ్యక్షతన ప్రారం భమైన శిక్షణ తరగతులకు జిల్లా కమిటీ సభ్యులు గుర్రం దేవేందర్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరి ష్కారానికి ఎర్రజెండా పార్టీలే ముందు ఉంటాయని, ప్రజల సమస్యల పరిష్కారం ఎర్రజెండా పార్టీలతోనే సాధ్యమని అన్నారు. బూర్జివ పార్టీలు, పెట్టబడదారులు ప్రజల శ్రమను దోచుకొని లాభాలు గడిస్తాయన్నారు. భారతదేశంలో 543 మంది ఎంపీలు ఉంటే 504మంది 100 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయన్నారు. దేశంలో బూర్జో పార్టీలు దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజా సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. భూస్వాముల కోసం పనిచేసే పార్టీలపై నిత్యం తమ పార్టీ ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. పేదరికం, నిరుద్యోగం, విద్య, వైద్యం ఉపాధి, లాంటి సమస్యల పరిష్కారం కోసం నిత్యం ఎర్రజెండా పోరాటం చేస్తుం దన్నారు. 1957లో కేరళ మొదటి ముఖ్యమంత్రి నంబుద్రీప దున్నేవాడికే భూమి అని మొదటి ఫైల్‌పై సంతకం చేసి 20 లక్షల ఎకరాల భూమిని భూస్వాముల నుండి స్వాధీనం చేసుకొని పేదలకు పంచినట్టు గుర్తు చేశారు. దీంతో అప్పటి ప్రధాని నెహ్రూ కేరళ ప్రభుత్వాన్ని రద్దు చేశారన్నారు. అయినప్పటికీ నేటి వరకు తమ పార్టీ దున్నేవాడికే భూమి అనే నినాదాన్ని కొనసాగిస్తుందన్నారు. కార్మికులు, రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, దళిత గిరిజనులు, మైనార్టీల రక్షణ కోసం కార్మిక,శ్రామిక రాజ్యం రావాలని అన్నారు. ఇందుకు సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ... జిల్లాలో రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని, ఇంజినీరింగ్ కాలేజీ, బీఈడీ కళాశాల, పట్టాలు లేని పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉద్యమిస్తున్నామని అన్నారు. సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించాలని కోరారు. భవిష్యత్తులో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, సతీష్‌కుమార్, శ్రీకాంత్, ప్రీతి, పార్టీ నాయకులు ఏ రమేష్, శేఖర్, మహేందర్, రాజేందర్, కుమార్, లక్ష్మక్క, శారద, రజిని, రజిత, నరేష్, రోజా, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నామ మాత్రపు తనిఖీలు.. 'నకిలీల' జోరు ?

- చిట్యాల మండలంలో నిషేధిత పత్తి విత్తనాల అమ్మకాలు
- దళారుల మాయమాటలతో మోసపోతున్న రైతులు
- పట్టించోకోని వ్యవసాయశాఖ అధికారులు !

నవతెలంగాణ-చిట్యాల

గ్లైకోసిల్ బీటీ పత్తి రకం విత్తనాల వల్ల క్యాన్సర్ కారకాలు ఉత్పన్నమై పశువులు, మనుషులకు ఇబ్బందులు తలెత్తుతాయని దీనిని నిషేధించారు. కానీ, రైతులను మోసం చేసే దళారులు ముందస్తుగా ఇతర రాష్ట్రాల నుండి నిషేధిత నకిలీ పత్తి, మిరప విత్తనాలను డంపు చేసుకొని బిల్లులు లేకుండా అధిక దరలకు రైతులకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నకిలీ విత్తనాల విక్రయాలను కట్టడి చేయాల్సిన వ్యవసాయ అధికారులు పట్టనట్టు వ్యవహరించడం పట్ల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో నకిలీ విత్తనాలు దర్శనమివ్వడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చిట్యాల మండల వ్యాప్తంగా నకిలీ పత్తి విత్తనాల విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. తిరుమలాపురం, చిట్యాల, నైన్‌పాక గ్రామాల్లోని రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్టు తెలిసింది. గుంటూరుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నకిలీ విత్తనాల డంపు ఏర్పాటు చేసి దిగుబడి అధికంగా వస్తుందంటూ మాయ మాటలు చెప్పి నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. ఈ క్రమంలో మండలంలోని గుంటూరు పల్లి గ్రామానికి చెందిన విత్తనాలు, పురుగుమందుల విక్రయాల్లో అనుభవజ్ఞుడైన ఓ వ్యాపారవేత్త అక్రమంగా నకిలీ పత్తి విత్తనాలను డంపు చేసుకుని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు, సంబంధిత వ్యవసాయ అధికారుల లైసెన్సులు లేకుండా రైతులకు అధిక రేట్లకు విక్రయిస్తున్నట్లు రైతులు చర్చించుకుంటున్నారు. రూ.1500కు నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన



ఫోటో ఓ రైతు వద్ద లభించింది. ఇదే విషయమై రైతులను అడిగితే సమాధానం చెప్పకుండా వెళ్లి ఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది.

మండలవ్యాప్తంగా సుమారు 28 షాపులు

కాగా చిట్యాల మండలవ్యాప్తంగా లైసెన్స్‌డ్ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపులు 28 దాకా ఉన్నాయి. ప్రభుత్వ అనుమతులతో గుర్తించిన ప్యాకెట్లను రూ.850 చొప్పున అమ్మాలని ఆదేశాలు ఉన్నప్పటికీ సదరు షాపు యజమానులు అధిక ధరకు విక్రయిస్తున్నట్టు సమాచారం. ఇదే క్రమంలో దళారులు నకిలీ విత్తనాలను మహారాష్ట్ర, ఇతరా రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకొని వారి బంధువుల ఇండ్లల్లో డంపు చేసుకుంటున్నారు. లైసెన్సు లేకుండా బిల్లులు ఇవ్వకుండా వివిధ గ్రామాల ప్రాంత రైతులకు విక్రయిస్తున్న పరిస్థితి నెలకొంది. రైతులు కూడా అత్యాశకుపోయి నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి పంట దిగుబడి రాక ఇబ్బందులు పడటం పరిపాటిగా మారింది. వర్షం పడడంతో వెంటనే అదునుకు పత్తి విత్తనాలు నాటాలనే ఉద్దేశంతో విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. ఇదే అదనుగా భావించి దళారులు నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. ఇప్పటికైనా రైతులకు అవగాహన కల్పించి నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపాలని మండల రైతులు కోరుతున్నారు.

నా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం..

నకిలీ విత్తనాల అమ్మకాల విషయం నా దృష్టికి రాలేదు. మా దృష్టికి వస్తే తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటాం. నిషేధిత గ్లైకోసెట్ విత్తనాలను అమ్మడం నేరం. చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. ప్రభుత్వ ఆమోదిత లైసెన్స్ షాపుల్లోనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలి. తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలి.

-శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌చార్జి ఏఓ



రక్తం దానం మరొకరికి ప్రాణ దానం

డీఎంహెచ్ఓ అప్పయ్య

నవతెలంగాణ- ములుగు

ఒక వ్యక్తి ఇచ్చిన రక్తం మరో వ్యక్తికి ప్రాణం పోస్తుందని డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య అన్నారు. ప్రపంచ రక్త దానం దినోత్సవం సందర్భంగా శుక్రవారంబ్లడ్ బ్యాంక్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ లాల్ తో కలిసి డీఎంహెచ్ఓ హాజరై శిబిరాన్ని ప్రారంభించి మొదటగా రక్తదానం చేశారు. 13 మంది దాతలు రక్తం ఇచ్చారు. పిలుపునివ్వగా దాతలు ముందుకు వచ్చినట్టు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ తెలిపారు. అనంతరం డీంఎహెచఓ మాట్లాడుతూ బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నేటికి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని అన్నారు. జిల్లాలో రెండు బ్లడ్ బ్యాంకులు ఏటూర్‌నాగారం, ములుగు ఆసుపత్రిలో నిర్వహిస్తున్నారన్నారు. తెలంగాణలో ప్రతి సంవత్సరం నాలుగు లక్షల బ్లడ్ యూనిట్లు అవసరం ఉండగా, మూడు లక్షల ఏడు వేల బ్లడ్ యూనిట్స్ మాత్రమే ఉన్నట్లు నివేదికలు తెలుపుతున్నాయని అన్నారు. బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్లాల్, జనరల్ హాస్పిటల్ ప్రవీణ్ రెడ్డి, ఫిజీషియన్ డాక్టర్ సునీత,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్, ల్యాబ్ టెక్నీషియన్ సతీష్, స్టాఫ్ నర్స్ జయప్రద, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి అందరు సహకరించాలి

ప్రత్యేక అధికారి రేగ కేశవరావు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కాటాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి రంజిత్

ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యార్థులను చేర్పించాలి

హెచ్ఎం రాజేష్



నవతెలంగాణ -తాడ్వాయి

కాటాపూర్ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కాటాపూర్ ప్రత్యేక అధికారి రేగ కేశవరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శి కోరం భాగ్యరాణి ఆధ్వర్యంలో కాటాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొదట పంచాయతీ కార్యదర్శి భాగ్యరాణి ఆదాయ, వ్యయాలు, అభివృద్ధికి ప్రణాళికలు వివరించారు. కాటాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి రంజిత్ మాట్లాడుతూ వానకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. ప్రభుత్వ మెరుగైన వైద్యం నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్లి డబ్బులు వృధా చేసుకోరాదని తెలిపారు. కాటాపూర్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రాజేష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం అందుబాటులో ఉందని, కార్పొరేట్ విద్య సంస్థల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచిర్యాంకులు సంపాదించారని అన్నారు. అందరూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు అడ్మిషన్ పొందాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సకల సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్, మాజీ సర్పంచులు పులి నరసయ్య గౌడ్, పుల్లూరి గౌరమ్మ, మేడిశెట్టి నరసింహయ్య, మాజీ వార్డ్ సభ్యుడు మేడిశెట్టి సమ్మయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ ఇందారం లాలయ్య, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ అరుణాకర్, వివిధ పార్టీల నాయకులు మేడిశెట్టి పురుషోత్తం, పులి రవి, మద్దూరు రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవ, కారోబార్ యాకూబ్, అల్లె వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, రంగు సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





రక్తదానానికి యువత ముందుకు రావాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- ఐటీ మాస్టర్స్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

యువత రక్తదానానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని, రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలు నిలుస్తాయని, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఐటీ మాస్టర్ కంప్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ వేముల శంకర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి పట్టణంలోని ఐటీ మాస్టర్ కంప్యూటర్ ఎడ్యుకేషన్‌లో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. 350 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రక్తదానంపై యువత గ్రామాలల్లో ప్రజలకు అవగాహన పెంచాలని, రక్తదానం చేసేందుకు ప్రతీ ఒక్కరిని ప్రోత్సహించాలని అన్నారు. జిల్లాలో రక్తం కొరత లేకుండా చూడాలని అన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఐటీ మాస్టర్స్ కంప్యూటర్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అయితే మాస్టర్ కంప్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ వేముల శంకర్, డీఎంహెచ్ఓ మధుసూదన్, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ అరుణ్‌కుమార్, డాక్టర్ అక్షయ్, ఆశాలు, ఐటీ మాస్టర్స్ వాలంటీర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



చెరువు శిఖం భూమిని కాపాడాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ - ములుగు

భూస్వాముల నుండి చెరువు శిఖం భూమిని కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో జవహర్ నగర్ రైతులు కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ... జవహర్ నగర్‌కు ఎన్‌హెచ్ 163 జాతీయ రహదారి పక్కన గడికుంట చెరువు నిర్మాణం 25 సంవత్సరాల క్రితం ప్రభుత్వం చేపట్టిందని, దాదాపు 39 ఎకరాల30గంటలకు రైతులకు నష్టపరిహార ఇచ్చిందన్నారు. ఇటీవల నష్టపరిహారం పొందిన ఆ గ్రామ భూస్వామి లేతకుల రఘుపతిరెడ్డి రెండేండ్లుగా కొంతమంది బకాసుర్లతో కుమ్మక్కై నాలుగెకరాల శిఖం భూమిని అక్రమ పట్టా చేసుకున్నాడని ఆరోపించారు. గమనించిన రైతులు రెండేండ్లుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా లాభం లేదేన్నారు. కలెక్టర్ వెంటనే విచారణకు ఆదేశించి పట్టాను హోల్డ్‌లో పెడతామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. తగిన చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ములుగు జిల్లా ఏర్పడిన తర్వాత భూముల ధరలు పెంగడం, అనేకమంది భూస్వాములు తిరిగి జిల్లాలో పేదల భూముల మీదికి వస్తున్నారని అన్నారు. వారు తీరు మార్చుకోకుంటే ఆందోళనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగ మహేందర్, బానోతు వీరన్న ,చిగుర్ల శీను, ప్రభుదాసు కొండే కొమురయ్య సరసాని రవీందర్ రెడ్డి, కంచన వెళ్లి నాగరాజు, బెల్లంకి రాజు తదితరులు పాల్గొన్నారు.

సేవతో కూడిన ఉద్యోగం చేయడం అదృష్టం

- జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీజ

నవతెలంగాణ - ములుగు

సేవతో కూడిన ఉద్యోగం చేయడం అదృష్టమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ పి శ్రీజ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని ఆడిటోరియంలో జిల్లా సంక్షేమాధికారిణి జేఏం స్వర్ణలత లెనినా అధ్యక్షతన మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ పరిధి అన్ని విభాగాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు.





జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల స్థాయిలో జరుగుతున్న కార్యక్రమాల గురించి డీసీపీఓలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గర్భిణులు, బాలింతలు రక్తహీనత, తక్కువ బరువు, మాత మరణాల వంటి సమస్యలు తగ్గుముఖం పడుతున్నాయన్నారు. రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి శిశు మరణాల రేటు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, వైద్యశాఖ సమన్వయంతో పని చేయాలని అన్నారు. అనంతరం డీసీపీయూ, సీహెచ్ఎల్ విభాగాల సేవలను అభినందించారు. అనంతరం జిల్లాలో బాల కార్మికులు, బాల్య వివాహాలు, పిల్లలపై లైంగిక వేధింపుల నిర్మూలనకు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వివిధ రాష్ట్రాల నుండి వస్తున్న బాల కార్మికుల కట్టడికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వివిధ రకాలుగా హింసకు గురవుతున్న బాధిత మహిళలకు సఖి సేవలు అందేలా చూడాలని సూచించారు. సిడబ్ల్యూసి సభ్యులు ఏ మధు, ఎస్టీ షాహెదా బేగం, సిడిపిఓ లు హేమలత, మల్లీశ్వరి, స్వాతి,శిరీష, సూపర్వైజర్లు, డీసీపీయూ, సీహెచ్ఎల్, డిహెచ్ఈడబ్ల్యూ, సఖి సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

నవతెలంగాణ-రేగొండ

ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన సంఘటనలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన శుక్రవారం రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. రేగొండ ఎస్సై ఎస్ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ముచింపుల గ్రామానికి చెందిన పులి రవి(63) సంవత్సరాలు సింగరేణి ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో తన ద్విచక్ర వాహనంపై గోదావరిఖనికి వెళ్లి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో పరకాల నుండి వెంకట్రావుపల్లికి వెళ్తున్న పరకాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రంగయ్యపల్లి శివారు మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో రవికి తలకు తీవ్ర గాయాలు కాగా వాహనదారులు పోలీసులకు సమాచారం అందించడంతో రేగొండ ఎస్సై రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకుని రవిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రవి అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. మృతుడి భార్య ప్రేమలత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.





సామూహిక అక్షరాభ్యాసం

నవ తెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో అభ్యుదయ కాలనీ పిఎస్‌లో గిరిజన కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి హాజరైయ్యారు. జెడ్‌పిహెచ్‌ఎస్ హెచ్‌ఎం శ్రీనివాస్, పీఎస్ హెచ్‌ఎం సమ్మిరెడ్డి, నర్సింగరావు, గిరిజన కాలనీ అంగన్‌వాడీ టీచర్ పద్మావతి అంగన్వాడీ టీచర్లు పాల్గొని సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని, బడి బయట ఉండకూడదని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యనభ్యసించాలన్నారు. పస్రా అంగన్వాడీ సెంటర్-4 టీచర్ పద్మారాణి, అభ్యుదయ కాలనీ పి సరిత, వడ్డెర గూడెం భాగ్యమ్మ, ముద్దులగూడెం పి రజిత, సునీత గిరిజన కాలనీ ఆయా రాధిక, ఆశా వర్కర్ సుభద్ర పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసకార్యక్రమం శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు దూలం కుమార స్వామి అధ్యక్షతన జరిగింది వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ ,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ హాజరై మాట్లాడారు. గ్రామంలోని బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం పొంది భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని కోరారు. ప్రభుత్వం పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పించారని అన్నారు. వేద పండితులు శ్రీమాన్ వేణుగోపాలచార్యులు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు కందుకూరి నరసింహమూర్తి, రాచకొండ భాస్కర్, దాసరి చంద్రమౌళి, మడిపోజు శ్రీదేవి, కోమల, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రజిత పాల్గొన్నారు.

ఎంపీపీఎస్ బరిగలపల్లిలో...

నవతెలంగాణ - ములుగు

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా శుక్రవారం ఎంపీపీఎస్ బరిగలపల్లిలో నూతనంగా చేరిన 1వ తరగతి చిన్నారి విద్యార్థుల కు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి జి భాస్కర్ (అబ్బాపూర్ పీజీ హెచ్‌ఎం), గ్రామ కార్యదర్శి అనిల్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కాయిత పద్మ కుమారస్వామి పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి మాటాడారు. విద్యార్థుల సమగ్ర వికాస కార్యక్రమాలు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. అధిక ఫీజులు కట్టి ప్రైవేటు పాఠశాల లకు ఖర్చు చేసుకునే కంటే, నాణ్యమైన విద్య అందించే ప్రభుత్వ పాఠశాలకు పంపడమే మేలన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు అదరూ కృషి చేయాలన్నారు. అంగన్వాడీ టీచర్ ప్రమీల, ఆశా వర్కర్ స్వప్న గ్రామ పంచాయతీ సిబ్బంది రాజేందర్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్(ఉ/మీ) పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాలే .ప్రకాశ్ బాబు శుక్రవారం విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులు పంపిణీ చేశారు. క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై విద్యార్థులు అత్యున్నత ఫలితాలను సాధించాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఉపాధ్యాయులు రషీదా బేగం, శరత్, సరావత్ సుల్తానా పాల్గొన్నారు.

ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని మొట్లపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొట్లపల్లి ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి ఆధ్వర్యంలో ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కుల పంపిణీ చేశారు. పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చిలుకూరి కరుణ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులతో ఉన్నత విలువలతో కూడిన విద్య లభిస్తోందన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ఉత్తమ ఫలితాలు ప్రభుత్వ పాఠశాలలోని వస్తున్నాయన్నారు. ఈ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ జిల్లాలో ప్రథమ స్థానంలో ఉండటానికి ఉపాధ్యాయుల కృషి గొప్పదని అభినందించారు. విశ్రాంత ఉపాధ్యాయులు సదానందం ఉపాధ్యాయులు నరసింహ స్వామి,సంపత్ కుమార్, వీరయ్య, ఉమారాణి, రవీందర్, శ్రీధర్ స్వామి, మధుసూదన్, రాజయ్య సీఆర్పి వసంత, మధు విద్యార్థులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి పీహెచ్‌సీ, సూరారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధి సూరారం, రాపల్లికోట గ్రామ పంచాయతీలలో శుక్రవారం సీజనల్ వ్యాధుల నివారణ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ విజయ కుమార్ మాట్లాడారు. గ్రామాల్లోని పారిశుద్ధ్యం పాటించాలన్నారు. వ్యక్తి గత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వయోజనుల బిసిజి టీకా కొరకు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. క్షయ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రసాద్, హెచ్‌ఎం పురుషోత్తం, హెల్త్ అసిస్టెంట్ సత్య నారాయణ, పిఎస్ అంజలి ఏఎన్ఎంలు కనకదుర్గ శైలజ,నారోబార్ రాజమౌళి, అంగన్‌వాడి సిబ్బంది. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

పెండింగ్ ధరణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

- సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్

నవతెలంగాణ-భూపాలపల్లి/ములుగు





ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, జనగామ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమీషనర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అదనపు సిబ్బందిని కేటాయించాలని సూచించారు. ధరణి వెబ్ సైట్ కు సంబంధించి జీఎల్ ఎం, టిఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో, మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత దరఖాస్తులను ఆయా జిల్లాల కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, పరిష్కారం జరిగేలా చూడాలని పేర్కొన్నారు. భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని కోసం జిల్లాలో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లకు రిటర్న్ వచ్చిన దరఖాస్తులలో అధికంగా ఆర్ఎస్ఆర్ దరఖాస్తులు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు జత చేయని దరఖాస్తులు ఉంటాయని, ఆర్ఎస్ఆర్ దరఖాస్తులలో తప్పుడు ఎంట్రీ జరిగిందా ధ్రువీకరించి సరిచేసి నివేదికలు పంపాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దార్ల స్థాయిలలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణతో పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులను స్కానింగ్ చేసేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. ధరణి దరఖాస్తులను తిరస్కరించిన పక్షంలో అందుకు స్పష్టమైన కారణాలు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు స్పష్టంగా అప్ లోడ్ చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికారి తహసిల్దార్ల స్థాయిలలో పెండింగ్ ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణతో పరిష్కరిస్తామని అన్నారు. జిల్లాలోని మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించి దరఖాస్తుల పరిష్కారం వేగవంతంగా అయ్యేలా చూస్తామన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులను స్కానింగ్ చేసేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధం చేసుకోవాలని, మండలంలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు రోజువారి లక్ష్యాలను కేటాయించుకోవాలని 9 మండలాల తహసీల్దార్లకు సూచించారు. ములుగు జిల్లావ్యాప్తంగా ఉన్న తహసీల్దార్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదకరంగా అరేవాగు బ్రిడ్జి

- అడుగుకో గుంత...ఆందోళనలో ప్రయాణికులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మల్హర్‌రావు మండలంలోని మల్లారం గ్రామపరిలోని అరేవాగు బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. బ్రిడ్జిపై భారీగా గోతి ఏర్పడటమే కాక అడుగడుకో గుంత ఏర్పడి బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. తేలికపాటి చిరు జల్లులకే బ్రిడ్జిపై నిలవడంతో గుంతలు ఎలియక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న పరిస్థితి. ఇందుకు తోడుగా, బొగ్గు,ఇసుక లారీలు అధిక లోడుతో వెళ్లడం ద్వారా వంతెనపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. వంతెనపై గుంతలు ఏర్పడి, పిల్లర్ల మధ్యలో రాడ్లు తెలి బ్రిడ్జి ప్రమాదకరంగా మారడంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. వంతెనపై సిమెంట్ పోయి ఏర్పడిన గుంతల్లో నీరు చేరడంతో వాహనదారులకు కనిపించడం లేదు. దీంతో ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రాత్రి వేళల్లో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్న పరిస్థితి.నిత్యం ఈ వంతెనపై నుంచి తాడిచెర్ల, మల్లారం, చిన్నతూండ్ల గ్రామాల ప్రయాణికులు కొయ్యూర్ మీదుగా కాటారం, మంథని వెల్లుతుంటారు. ప్రమాదాలు జరగకముందే సంబంధించిన ఆర్అండ్‌బి అధికారులు వంతెనకు మరమ్మతులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా పూర్తి స్థాయిలో చర్యలు

- సూపరింటెండెంట్ ఇంజనీర్ బి మల్హూర్ నాయక్

నవతెలంగాణ - ములుగు



నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలో ని భూపాలపల్లి సర్కిల్ పరిధిలో జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యం గా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి మల్హూర్ నాయక్ శుక్రవారం నవతెలంగాణకు తెలిపారు. ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం అవగా హన లోపం వలన విద్యుత్ వినియోగదారుల గహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల, నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వల్ల రైతులు స్విచ్ బోర్డు,మోటార్ స్టార్టర్ వద్ద భద్రత ప్రమాణాలు పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఓఅండ్‌ఎం ఉద్యోగులు భద్రతా పట్ల అత్యంత జాగ్రత్త గా వ్యవహరించాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.సెక్షన్ ఇన్‌ఛార్జి ప్రతిరోజూ 15 నిమిషాలు పనికి ముందు భద్రతా చర్యల గురించి సిబ్బందితో చర్చించాలన్నారు. అనుమతి కలిగిన అధికారి తగిన జాగ్రత్తతో మాత్రమే లైన్ క్లియర్ ఇవ్వాలన్నారు. ఫోన్ ద్వారా లైన్ క్లియర్లను ఇవ్వడాన్ని నివారించాలని, తదితర జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మెయింటెనెన్స్అవుట్ వర్క్ జరుగుతున్న చోట సెక్షన్ ఆఫీసర్ఏడీఈ ఆకస్మిక తనిఖీ చేయాలన్నారు. భద్రతా ప్రక్రియలో ఏదైనా ఉల్లంఘన ఉన్నట్లు గుర్తిస్తే చర్యలను తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ కార్యాలయాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్లు, బహిరంగ ప్రదేశాలు,సినిమా థియేటర్లు, క్రాస్ రోడ్ జంక్షన్లు, పాఠశాలలు, కళాశాలలు మొదలైన ప్రదేశాల్లో విద్యుత్ భద్రత అవగాహన సదస్సుల కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు ఉద్యోగులందరి సమిష్టి కృషి అవసరమన్నారు. టీజీ ఎస్పీడీసీఎల్‌ను విద్యుత్ ప్రమాదాలు తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

58 కంపెనీలతో మెగా జాబ్ మేళా..

నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు



నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండే నిరు ద్యోగ యువతీ యువకులు ఈ నెల 19న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ములుగు మండలంలోని ఇంచెర్ల గ్రా మంలోని ఎంఆర్ గార్డెన్‌లో 58 కంపెనీలు విప్రో, ముథ్ట్ గ్రూప్స్,అ పోలో ఫార్మసీ,వరుణ్ మోటార్స్,నెక్సా మోటార్స్, ఆక్సస్ బ్యాంక్ వెట్రో సాఫ్టెక్ సొల్యూషన్ మేడ్ ఫ్లస్, ఎగ్జిట్ ఐ సొల్యూషన్,సేవన్ టెక్ ఐటి సొల్యూషన్, శ్రీ చైతన్య విద్య సంస్థలు వంటి 58 కంపెనీలు మెగాజాబ్ మేళా లో పాల్గొంటాయన్నారు. విద్యార్హతలు 7వ తరగతి నుండి డిగ్రీ తో పాటు వృత్తి విద్య కోర్సులు చేసిన వారికి వారి, వారి విద్య అర్హత ను బట్టి ఇంటర్వ్యూ నిర్వహించి ఉద్యోగాల్లో చేర్చుకోవడం జరు గుతుందని అన్నారు. యువత సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

జాతీయ సేవరత్న అవార్డు గ్రహీత కొట్టే సతీష్‌కు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

జాతీయ సేవరత్న అవార్డు గ్రహీత కొట్టే సతీష్‌ను కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు శుక్రవారం సన్మానించారు. స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కొట్టే సతీష్ సమాజ సేవలో ముందు వుంటూ కాటారంలో అందరి నుండి ప్రశంసలు పొందుతున్నాడని, భవిష్యత్తులో సమాజ సేవ చేయడంలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. ఈ అవార్డు రావడంతో భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో సమాజ సేవలో ముందుంటానని కొట్టే సతీష్ తెలిపారు. అనంతరం రేగుల గూడెం గ్రామపంచాయతీ చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మొగిలి రాజ్ కుమార్ యాదవ్ కొట్టే సతీష్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు.

చేగువేరా స్ఫూర్తితో ఉద్యమించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్

నవతెలంగాణ-భూపాలపల్లి



చేగువేరా స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో చేగువేరా 96వ జయంతి వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ ధృవతార చేగువేరా అని, ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తితో నేటి విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా వైద్య, ఇంజనీరింగ్ విద్యలను అభ్యసించి ఆనాటి కాలంలో లాటిన్ అమెరికా సామ్రాజ్య వాదం ప్రజలపై చేస్తున్న దుశ్చర్యలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన వీరుడని వివరించారు. క్యూబా స్వాతంత్ర్య ఉద్యమంలో కాస్ట్రో తో పాల్గొని ఆ దేశానికి స్వాతంత్ర్య రావడం ముఖ్య పాత్ర పోషించి ఆ దేశానికి మంత్రి అయ్యారని తెలిపారు. బొలివియా దేశ స్వాతంత్ర్య కోసం క్యూబాలో మంత్రి పదవిని త్యాగం చేసి బొలివియా దేశం కోసం అమెరికా సామ్రాజ్యంపై అసమాన పోరాటం చేశారని కొనియాడారు. చేగువేరా ఉద్యమ పోరాట పటిమకు భయపడిన అమెరికా సామ్రాజ్య వాదులు దొంగ దెబ్బతో 1967 అక్టోబర్ 9న చంపడం జరిగిందని తెలిపారు. చనిపోయిన చేగువేరా మృతదేహం దగ్గరకు వెళ్లి చూడడానికి అమెరికా సైన్యానికి చెమటలు పట్టాయని, చే చనిపోయి కూడా అమెరికాను ఒకరోజు పాటు భయపెట్టాడని అన్నారు. ఆ ఉద్యమకారుని పోరాట స్ఫూర్తితో సమ సమాజం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అనిల్, మాతంగి దిలీప్, ఇందారపు అరవింద్, గోలి లావణ్య ,రేవెల్లి రాధిక, చల్లూరి రక్షిత తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పురోగతికి సోషలిజమే మార్గం

- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్
- ఘనంగా చేగువేరా 96వ జయంతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



గెరిల్లా పోరాట యోధుడు ఎర్నెస్టో చేగువేరా అని, సామాజిక పురోగతికి సోషలిజమే మార్గం అని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో చేగువేరా 96వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ క్యూబాలో జన్మించిన చేగువేరా కేవలం తన దేశానికే కాక అనేక దేశాలలో పర్యటించి పెట్టుబడిదారీ వ్యవస్థపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన గొప్ప యోధుడు అని ఉద్ఘాటించారు. వంద పండ్లను ఒక్కడే దాచుకోవడం క్యాపిటలిజం- ఉన్నదాంట్లో అందరూ పంచుకోవడం కమ్యూనిజం అని చెప్పిన చేగువేరా మాటలు ప్రజా ఆకాంక్షలకు అద్దం పడుతుందని అన్నారు. చేగువేరా అమెరికన్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించాడని అన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో క్యూబా వైద్యులు పర్యటించి కరోనా బారిన పడిన వారికి వైద్య సేవలను అందించిన మానవతావాదులుగా నిలిచారని, దీనికి కారణం చేగువేరా దార్శనికత అన్నారు. క్యూబాలో 80శాతానికి పైగా ప్రజానీకం వైద్యులేనని తెలిపారు. చేగువేరా మాటలు నేటి ప్రపంచానికి పోరాట పటిమను చూపుతుందని తెలిపారు. క్యూబా దేశంలో విద్య, వైద్యం ఉచితమని ఈ దేశాన్ని ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచ దేశాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లా నాయకులు మట్టి కృష్ణ, లావణ్య, రాధిక, రక్షిత తదితరులు పాల్గొన్నారు.



ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

భూపాలపల్లి జిల్లా బాధ్యులు మొక్కిరాల జనార్ధన్‌రావు

నవతెలంగాణ-గణపురం

ప్రజల హదయాల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడని, తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని తెలుగుదేశం పార్టీ భూపాలపల్లి జిల్లా బాధ్యులు మొక్కిరాల జనార్దన్ రావు అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలో టిడిపి జిల్లా నాయకులు, ఎన్టీఆర్ వీరాభిమాని దండుగుల అశోక్ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదు సంవత్సరాలకే జగన్ పాలనను పాతాళంలోకి తొక్కారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలిపి అధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా మరి కొద్ది రోజుల్లోనే తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చి రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. మంథని నియోజకవర్గ బాధ్యులు అందె భాస్కరాచారి, పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్, వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి మాచర్ల నాగేష్, రేగొండ మండల అధ్యక్షులు గాజా శ్రీనివాస్, ఎన్టీఆర్ అభిమాని సిరిగినేని బాబురావు, బట్టుపల్లి పాల్గుణ, యువత రాష్ట్ర నాయకులు కురుమ లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు మనోహర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం | జూన్ 15, 2024 | www.navatelangana.com

సొంత ఖర్చులతో రోడ్డుకు రైతుల మరమ్మత్తులు



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని శ్రీరామగిరి గ్రామం లోని శ్రీరామగిరి నుండి లక్ష్మీపురం క్రాస్‌రోడ్డుకు వెళ్లే ఆలేరు డోనక రోడ్డు ను మరమ్మతులు చేసి రైతులను ఆదుకోవాలని ఆ గ్రామ రైతులు ప్రశాంత్, యాదగిరి, నరసింగా, ష్ణ ,కోరారు శుక్రవారం రైతులు వారి సొంత ఖర్చులతో సుమారు 60 ట్రాక్టర్ ట్రిపుల మురారిని పోసి జెసిబి డోజర్ సహాయంతో బొందలు లేకుండా రోడ్డు సౌకర్యం కల్పించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నోసార్లు ఎంతోమంది ఆ దొనక గుండా వెళ్లే రైతులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పిన ఎవరు పట్టించుకోలేదని అన్నారు ఇప్పుడు వ్యవసాయం చేసుకునే సమయం దగ్గరికి రావడంతో అటు వెళ్లే రైతులకు ఎంతో ఇబ్బంది ఉందని ప్రస్తుతం కోసం అటు వెళ్లే రైతులు వారి సొంత డబ్బులను జమ చేసుకొని మైన రిపేరు చేసుకుంటున్నామని అన్నారు ఎన్నోసార్లు ఎంతోమందికి చెప్పిన ప్రయోజనం లేకపోవడంతో రైతులే సమిష్టిగా కొంత సొంతడబ్బులు కూడబెట్టుకొని 60 ట్రాక్టర్ ట్రిప్పుల మోరాన్ని జెసిబి, సహాయంతో ట్రాక్టర్లతో తోలుకొని డోజర్, యంత్రాలతో రోడ్డు మరమ్మత్తులను చేసుకుంటున్నామని అన్నారు. ఏ దారి గుండా వెళ్లే రైతులు దాదాపుగా 200 మంది రైతులు వారికి నిత్యం వ్యవసాయ పనులకు ఇట్టి రోడ్డు పైనుండే రాకపోకలు ఉండడంతో బురద గుంటల మాయమైన ఈ రోడ్డు పై నానయాతన పడుకుంటూ రైతులు నడవాల్సిన దీన పరిస్థితి నెలకొంది అని అన్నారు గతంలో కూడా రోడ్డుకు మరమ్మత్తులు నిర్వహించాలని అనేకమార్లు విన్నవించుకున్నప్పటికీ ప్రయోజనం జరగలేదు. ఇప్పటికైనా రైతులు పడుతున్నటువంటి ఇబ్బందులు చూసి అధికారులు ప్రజాప్రతినిధులు ఇట్టి రోడ్డుపై మరమ్మత్తులు నిర్వహించాలని ప్రజలు వేడుకుంటున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి రైతులు నర్సింగ అశోక్ పోతారాజు యాదగిరి, సంద కష్ణ, మడిపేద్ది చంద్రయ్య,కడుద్దుల లింగారెడ్డి నర్సింగ వెంకన్న, పోతారాజు శ్రీశేలం, మాదరి ప్రశాంత్, బొమ్మిడి వినోద్ రెడ్డి,డోనికాని శ్రీనివాస్, పోరండ్ల వెంకన్న, రంజిత్, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వరి సాగులో డ్రం సీడర్ పద్ధతి లాభదాయకం

- మల్యాల శాస్త్రవేత్త డాక్టర్ రాంబాబు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఓరి సాగులో డ్రమ్స్ లీడర్ పద్ధతి ద్వారా లాభదాయకమైన పంటలు ఉత్పత్తి రావడం జరుగుతుందని కెవికె శాస్త్రవేత్త మల్యాల డాక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని కర్కాల గ్రామంలో ఐటిసిఎంఎస్‌కె భద్రాచలం వారి సహకారంతో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో బ్లేస్సీ రైతు వనికరణ సంఘం రైతులకు డ్రం సిడర్ మరియు వెదజల్లే పద్ధతిలో వరి సాగు పై శిక్షణ కార్యక్రమాన్ని గ్రామంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మల్యాల వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు రైతులు చేరవేయడంలో రిపోర్టు సంస్థ కృషికి అమోఘమని దానిలో భాగంగానే రైతులకు డ్రమ్స్ లీడర్ కలుపు నివారణ కోసం కొను లీడర్లు ప్రస్తుతం మందుల పిచికారి పై పవర్ స్ప్రేయర్ లను నీటి వినియోగంకై పానీ పైపులను అందించడం జరిగిందని వివారించారు. దానిలో భాగంగానే రాబోయే సీజన్లో డ్రమ్స్ సిడర్ పై రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది డ్రం సీడర్ వరి సాగు పద్ధతి ద్వారా రైతుకు నాటు కూలీల ఖర్చులు మరియు విత్తన ఖర్చు కూడా తగ్గుతుంది ప్రస్తుత పరిస్థితులలో కూలీల కొరత ఉన్నందువల్ల ఈ పద్ధతిలో రైతులు వరి సాగు చేయడం చాలా శ్రేష్టకరం దీనిలో ప్రధానంగా కలుపు సమస్యను నివారించడం కోసం రైతులు తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించడం జరిగింది.

వరి సాగులో తడి పొడి పద్ధతిలో అవగాహన కొరకై పంట పొలాల్లో పాలీ పైపులను ఏర్పాటు చేసుకొని దాని ఆధారంగానే రైతులు నీటిని వినియోగం చేసుకోవాలని ఎక్కువ నీటి ఉపయోగం వల్ల భూమిలోని కార్బన్ నిల్వలు తగ్గిపోయి తగిన దిగుబడి రాదని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరి పంటలో ప్రధానంగా ఎదురయ్యే సమస్య కలుపు సమస్య దీనిని నివారించుటకై ప్రీఎమర్జెన్సీ కలుపు నివారణ కొరకై సాతి మరియు విత్తనం నాటిన 20 నుండి 25 రోజుల మధ్యలో పోస్ట్ ఎమర్జెన్సీ కలుపు నివారణగా వివాయా నామిని గోల్డ్ వాడలానీ వివరించారు. అనంతరం సంస్థ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ పంట సాగు విధానం లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకొని మంచి దిగుబడులు సాధించి గ్రామంలో సంఘ అభివద్ధికై తోడ్పడాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ రవీందర్ తో పాటు స్థానిక రైతులు ఎర్ర వెంకటరెడ్డి, రాజా మల్లారెడ్డి, నంగునూరు మల్లయ్య, సగం వెంకటేశ్వర్లు, రంగు సోమయ్య, కరుణాకర్ రెడ్డి, తన్నీరు అశోకు, సిగ్గం సైదులు, చంద్ర మౌళి, సంజీవరెడ్డి, మల్లారెడ్డి, మల్లయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఆవు మృతి



నవతెలంగాణ-మరిపెడ

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని లూనావత్‌తండా శివారు లో రెండు రోజుల తర్వాత శుక్రవారం వెలుగులోకి వచ్చింది. లునావత్ తండాకు చెందిన బానోత్ సైదులు కు చెందిన ఆవు ఆకేరు వాగు పక్కన మేత కోసం వెళ్లి 11 కేవీ విద్యుత్తు తీగలకు తగిలి, షాక్ కు గురై దుర్మరణం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆవు విలువ సుమారు రూ:50 వేల ఉంటుందని రైతు తెలిపారు. దాన్ని చూసిన రైతు వెంటనే విద్యుత్ అధికారులకు, వెటర్నీ అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. కాగా వెటర్నరీ డాక్టర్ రమేష్ వచ్చి పంచనామ జరిపారు.

మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే నివాళి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం సబ్ స్టేషన్ కి చెందిన మాజీ సర్పంచ్ గుగులోతు వెంకన్న మృతిచెందగా ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ శుక్రవారం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మురళీనాయక్, డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, పిసిసి సభ్యులు దస్రునాయక్, ధన్నసరి ఎంపీటీసీ బాలునాయక్‌లు పాల్గొన్నారు.

ఎంపీకి నాయకుల ఘన స్వాగతం



నవతెలంగాణ-మరిపెడ

ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి కి మరిపెడలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారస్తులు శుక్రవారం ఘనంగా స్వాగతం పలికారు. రామాలయంలో ప్రత్యేకంగా పూజల అనంతరం పలువురు శాలువలతో ఘనంగా సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రఘురాం రెడ్డి వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, చిన్నగూడూరు జెడ్పీటీసి మూల సునీత మురుధర్ రెడ్డి, దంతాలపల్లి పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము, వెంట రాగా ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి, గంధసిరి అంబరీష, మేంచ్చు అశోక్, రామాలయ దేవాలయం ఇన్చార్జి గంటరంగారెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి, అలవాల ఉపేందర్, వెంకటేశ్వర్లు, ఎస్ కె అఫ్జల్ పాషా, జెసిపి రవీందర్ రెడ్డి,ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు, మచ్చ నాగేశ్వరరావు, కే మధు, దారం రామయ్య, శ్రీనివాస్, కాంతారావు, పలువురు వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.

రఘురాం రెడ్డిని కలిసిన జర్నలిస్టులు

ఖమ్మం నుండి వరంగల్ వెళుతున్న ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి మరిపెడకు వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా మరిపెడ జర్నలిస్టులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్రీరంగం శ్రీనివాస్, గాడిపల్లి శ్రీశైలం, జిన్నా లచ్చయ్య, పోతుల గోవర్ధన్, ఫస్సూటి వేణుగోపాల్, బాలకష్ణ, జర్నలిస్టులు అశోక్, బోడశ్రీనివాస్‌నాయక్, తప్పట్ల సురేష్, సతీష్ తదితరులు ఉన్నారు.

నిధుల కొరతతో పంచాయతీల్లో స్తంభించిన పాలన..!



నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల్లో సర్పంచుల పాలన ఫిబ్రవరి 1తో ముగియడంతో 2వతేదీ నుండి స్పెషల్ అధికారుల చేతిలో పెట్టి వారికి బాధితులను అప్పగించింది. ఫిబ్రవరి నుండి నెటి వరకు గ్రామ పంచాయతీలకు నిధులు లేకపోవడంతో స్పెషలాఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు సతమత అవుతున్న పరిస్థితి నెలకొంది. మహబూబాద్ జిల్లాలో 18మండలాలు 461 గ్రామపంచాయతీలు ఉండగా గ్రామపంచాయతీ పాలన వ్యవస్థ స్తంభించి పోయింది. ఎండాకాలంలో చాలా గ్రామాలలో మంచినీటి సరఫరా సక్రంగా లేక నల్లాల రిపేర్లకు సైతం నిధులు లేక కార్యదర్శులు అనేకమంది అప్పులు తెచ్చి పరిపాలన కొనసాగిస్తున్న దయానియమైనా పరిస్థితి ఏర్పడింది, గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా చవితి తల్లిని ప్రేమను చూపిందని పదవి ముగిసిన ప్రజాప్రతినిధులు నుండి ఆవేదనలో వినిపిస్తున్నాయి, దీంతో అనేకమంది సర్పంచులు అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులతో పదవీకాలం ముగిసిందని వారు ఆపుతున్నారు. అప్పటికే అనేక గ్రామాలు లక్షలాది రూపాయలు బిల్లులు రాక ప్రభుత్వ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న కార్యాలయం చుట్టూ తిరుగుతున్న దుస్థితి నెలకొంది. అంతేకాదు పంచాయతీ కార్యదర్శులకు చెల్లించవల సిన వేతనాలు నెల నెల చెల్లించకపో వడంతో కార్యదర్శులు అటు కుటుంబాన్ని , ఇటు పంచాయతీ పాలన వ్యవస్థను సాగలేక వారికి భారంగా మారిందని పలువురు కార్యదర్శులు తెలిపారు.

కార్యదర్శులకు భారంగా గ్రామాలు : దొంతు లెనిన్, జెపిఎస్ జిల్లా కన్వీనర్

గ్రామపంచాయతీలు ముందుకు సాగడానికి కార్యదర్శులకు నిధులు లేక పరిపాలన వ్యవస్థ భారంగా మారిందని తెలంగాణ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా కన్వీనర్ దొంతు లెనిన్ తెలిపారు. ఆయన 'నవ తెలంగాణ'తో మాట్లాడుతూ మహబూబాద్ జిల్లాలో 461 గ్రామాలలో అతిపెద్ద మండలం మరిపెడ, ఈ మండలంలో 44 గ్రామాలు ఉండగా, ఒక గ్రామ పంచాయతీలో ట్రాక్టర్ ఈఎంఐ, నెలనెల విద్యుత్తు బిల్లుల చెల్లింపు, మల్టీ పర్పస్ వర్కర్ల జీతాల చెల్లింపు, పారిశుద్ధ్య కార్యక్రమంలో సున్నం, బ్లీచింగ్‌పౌడర్, డీజిల్, కొనుగోలుకు నిధులు లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సైడ్ కాలవల పూడికతీత, బజారులని పిచ్చిచెట్ల , ముళ్లకంచలు తొలగింపు , తో పాటు వీధిలైట్ల ఏర్పాట్లు, గ్రామపంచాయతీ కార్యాలయం పాలన వ్యవస్థకు నిధులు కొరత తీవ్రంగా ఉందన్నారు.ఎమర్జెన్సీగా జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడిని పెంచుతూన్నారని అయినా ఓపికతో విధులు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. అంతేగాక మాకు నెల నెల జీతాలు రాక పోయిన గ్రామ పంచాయతీల పరిపాలన మనగడకు కొంతమంది కార్యదర్శులు ధైర్యంతో అప్పులు తెచ్చి పెడుతున్నామని, పెట్టిన బిల్లులు రావడం లేదని పలువురు కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామాలనుపట్టించుకోని స్పెషల్ ఆఫీసర్లు ....

వివిధ శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు అదనపు బాధ్యతలతో ఫిబ్రవరి 2న గ్రామపంచా యతీలకు స్పెషల్ ఆఫీసర్లుగా బాధ్యతలను అప్పగించారు. అంతే ఎన్నికల కోడ్ అమల్లో ఉందని మేము ఏమి చేయలే మని చెబుతూ ప్రత్యేక అధికారులంతా పార్లమెంటు, ఎమ్మె ల్సీ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే ఎండాకాలం అనేక గ్రామాల్లో పైపులైను లీకేజీలతో పూర్తిస్థా యిలో ప్రజలకు తాగునీరు అందటం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

మల్టీ పర్పస్ వర్కర్లకు జీతాలు దాకా విలవిల : బి.కిట్టు, వెంకంపాడు

మరిపెడ మండలం వెంకంపాడు గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్నానని నాకు గత 16 నెలల నుండి జీతం రావడంలేదని నేను ఏం తిని బతకాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యదర్శిని అడుగుతే స్పెషలాఫీసర్ అడగాలంటున్నారు స్పెషల్ ఆఫీసర్ ని అడిగితే గ్రామపంచాయతీలో నిధులు లేవని చెబుతున్నారు. మరి నా పరిస్థితి ఏమిటి అని ఆయన ఎంపీడీవో కార్యాలయంలో ఆవేదన వ్యక్తం చేశారు. నా లెక్క జీతాలు రాక చాలామంది గ్రామపంచాయతీ ఉద్యోగులు ఉన్నారని ఆయన వాపోయారు దయచేసి జిల్లా అధికారులు స్పందించి నా వేతనం చెల్లించాలని కోరారు.



జీపీలకు నిధులు కేటాయించాలి : నందిపాటి వెంకన్న, సిపిఎం మండల నాయకులు



గ్రామ పంచాయతీలకు సర్పంచుల పాలన పూర్తయిపోయి పంచాయతీ కార్యదర్శుల పాలనతో గత ఆరు నెలలుగా కొనసాగుతున్న ప్రభుత్వం నిధులను విడుదల చేయక పోవడం ఏమిటి ఆయన ప్రశ్నించారు. మండలంలో 44 గ్రామాలు ఉండగా అందులో నూతనంగా ఏర్పడిన కొత్త గ్రామపంచాయతీలలో గిరిజన తండాల గ్రామపంచాయతీలో పరిస్థితి దయనీయంగా ఉందని ఆయన పేర్కొన్నారు. తక్కువ జనాభా ఉండటం వలన వారికి బడ్జెట్ కూడా లేక పరిపాలన వ్యవస్థ నిలిచిపోతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతత్వంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు అవుతున్న జీపీలకు వెంటనే నిధులు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

జీరో బిల్లుతో గడ్డిమందు అమ్మకాలు



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండల కేంద్రంలో టాస్క్‌ఫోర్స్ పోలీస్‌లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలు ఫర్టిలైజర్ షాపులపై ఆకస్మికంగా సంయుక్తంగా దాడులు నిర్వహించారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని సూర్య తేజ ఏజెన్సీస్ రైతు సేవ కేంద్రం లో తనిఖీచేయగా బిల్లు లేకుండా గడ్డి మందు అమ్ముతున్న మందు పట్టుబడింది. రూ.10వేల విలువైన (గలై పోసెట్ 41 ఎస్1) 22 లీటర్ల మందును స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు. వ్యవసాయశాఖ అధికారుల అనుమతి లేకుండా సెప్టెంబర్ నెల వరకు ఎవరు కూడా గడ్డి మందులను విక్రయించకూడదని వ్యవ సాయ శాఖ అధికారి వీరా సింగ్ ఫెస్టిసైడ్ షాపుల జయమానులను హెచ్చరించా రు. సూర్య తేజ ఏజెన్సీలో పట్టుబడిన గడ్డి మందును సీజ్ చేసినట్లు తెలిపారు. రైతులకు ఎవరికైనా అవసరం ఉంటే వ్యవసాయ శాఖ అధికారుల అనుమతితో బిల్లు తీసుకొని కొనుగోలు చేయాలన్నారు. ఈ దాడుల్లో ఎస్సై ఉమా, వ్యవసాయ శాఖ అధికారి వీరా సింగ్, ఏఈఓ శివకుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ముళ్ళ పొదల తొలగింపు



నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్య క్రమం నిర్వహించి ముళ్లపదలను తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించిన నెల్లికు రు మండల గ్రామ ప్రత్యేక అధికారి మండల పంచాయతీ అధికారి బండారు పార్థసారథి తెలిపాడు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శుక్రవారం గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో పారిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో బాలరాజు హాజరై వారికి తగు సూచ నలు చేశారు. ప్రతి గ్రామంలో పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించాలని నీటి ని ఉలవలు లేకుండా చూసుకోవాలని సీజన్ నుండి బయట పడాలంటే గ్రామంలో పరిశుభ్రత అవసరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో కారోబార్ రమేష్ గ్రామ పంచాయతీ సిబ్బంది శ్రీనివాస్ విజయ వెంకటమ్మ ముత్తమ్మ యాకయ్య ఎంపీడీవో ఆఫీసు సిబ్బంది కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కూతురుకు అండగా మిత్రబృందం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

బాల్య మిత్రుడు, ఆయన సతీమణి ఇద్దరు మృతిచెందడంతో అనాథగా మారిన వారి కుమార్తెకు ఎస్‌వీవీ హైస్కూల్‌లో 1996-97లో ఎస్ఎస్‌సీ కలిసి చదువుకున్న మిత్రులు అండగా నిలిచారు. స్నేహితుడు గాండ్ల అశోక్ కుమార్తె శివాణిని ఐదేళ్లుగా స్నేహితులంతా కలిసి చదివిస్తుండగా ఈ విద్యాసంవత్సరంలో కూడా ఆమె పాఠశాల ఫీజులు రూ.45వేలు అందించారు. ఈ కార్యక్రమంలో అశోక్ మిత్రులు ఓమ సంతోష్, జలగం అనిల్, సామల రమేష్ , వేమ్ సతీష్, గురువు రాగి సోమనసయ్య చారి పాల్గొన్నారు.



రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవాలి



నవతెలంగాణ-తొర్రూరు


ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ శాఖ పాలకవర్గ సభ్యులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వికాస్ హైస్కూల్లో జరిగిన వ్యాసరచన పోటీల సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి జూన్ 14న ప్రపంచ రక్త దాతల దినోత్సవం గా మనం కార్యక్రమం జరుపుకుంటున్నాం అని అన్నారు. రక్తదానం మీద అపోహలను తొలగించుకోవాలని, రక్తదానంతో ఇతరుల ప్రాణాన్ని కాపాడిన ప్రాణదాతలుగా సమాజంలో మనం ఉంటామని పేర్కొన్నారు. రక్త దానం మీద హైస్కూల్ పిల్లలకు నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో ప్రథమబహుమతి సాయి వికాస్, ద్వితీయ పి.కీర్తన, తృతీయ అక్షిత్, రెండు కన్సోలేషన్ బహుమతులను న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన డాక్టర్ పి.కిరణ్ కుమార్, మన్నూరు కోటయ్య విజేతలను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వికాస్ హైస్కూల్ కమిటీ చైర్మన్ రేగురి వెంకన్న,హై స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్, రెడ్ క్రాస్ సొసైటీ పాలక సభ్యులు తమెర విశ్వేశ్వరరావు, లైన్స్ క్లబ్ ఆఫ్ తొరూర్ జోన్ చైర్మన్ సారథి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం సామాజిక బాధ్యత

అన్ని దానాల్లోకెల్లా రక్తదానం ఎంతో గొప్పదానం అని రక్తదానం చేయడం మనందరి సామాజిక బాధ్యత అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ అన్నారు. శుక్రవారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ మండల అధ్యక్షుడు కాసోజు సాయి నాథ్ ఆధ్వర్యంలో రక్తదాతలను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సీనియర్ ప్రతినిధి పయ్యావుల ప్రవీణ్ యాదవ్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ నారాయణ, సంస్థ ప్రతినిధులు మియాపురం రమాకాంత్, కృష్ణ, క్రాంతి కుమార్, సురేష్ బాబు, అన్వేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ మాత ఆలయ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-ధర్మసాగర్

మండలంలోని రాయగూడెం గ్రామంలో ఉన్న శ్రీ సరస్వతీ మాత ఆలయ ఆరవ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని అమ్మ వారి సేవకులు, వాస్తు బ్రహ్మ, బ్రహ్మ శ్రీ రామగిరి సోమలింగం సోమలక్ష్మి ఆచార్య లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా రామగిరి సోమలింగం సోమలక్ష్మి మాట్లాడుతూ కళల కాణాచి ఓరుగల్లు మహానగరానికి సమీపంలో ఉన్న బుగులు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు వెళ్ళే దారిలో నిర్మితమైందన్నారు. శ్రీ సరస్వతీ దేవి సంకల్పించి నిర్మించిన శ్రీ సరస్వతీ మాత ఆలయం, సోమ లింగేశ్వర శివాలయం భక్తజన మనోరంజకాన్ని కల్పిస్తూ,మానసిక ప్ర శాంతత, సర్వ దోషాలను హరించే కల్పవల్లిగా నిత్య పూజాభిషేకాలు అందుకుంటున్నాయన్నారు. శ్రీ సరస్వతీ మాత ఆలయం ఆరవ వార్షికోత్సవం ఈ నెల 16న జ్యేష్ఠ శుద్ధ దశమి నాడు అందరి సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయబడ్డాయని తెలిపారు. 16న ఆదివారం ఉదయం శ్రీ శారదా పరమేశ్వరికి విశేష అభిషేకాదులు, మహాపూజ,శాంతి పూర్వక హవనాదులు, మహా అన్న ప్రసాద వితరణలు జరుగుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అందరు విశేష సంఖ్యలో సరస్వతీ మాత వేడుకలకు తరలిరావాలని కోరారు.

నడికుడలో మనఊరు-మన అంగన్‌వాడీ

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలోని స్థానిక అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో మన ఊరు మన అంగన్వాడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్వైజర్ శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు ఆటపాటలు, కథలు, తెలుగు, ఇంగ్లీష్ బోధన మానసిక అభివృద్ధిని, మే ధాశక్తిని పెంపొందించే స్వేచ్ఛతో ఆటపాటలు అమ్మను మరిపించేలా మా అంగ న్వాడి కేంద్రాల్లో భోజనం స్నాక్ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి టీచర్ నారగాని అనిత, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో జీసీడీవో విచారణ



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పిటిగా విధులు నిర్వహిస్తున్న రజిత పై వచ్చిన ఫిర్యాదు మేరకు కస్తూర్బా గాంధీ విద్యాలయాల మహబూబాబాద్ జిసిడివో విజయ కుమారి శుక్రవారం విచారణ చేపట్టారు తప్పుడు ధృవీకరణ పత్రాలతో వి ధులు నిర్వహిస్తుండన్న ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు విద్యాలయంలోని స్టడీ కి సంబంధించిన సర్టిఫికెట్లు, రిజిస్టర్లను పరిశీలించారు నివేదికను డీఈఓ కు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు

ఫర్టిలైజర్ షాపుల్లో ముమ్మర తనిఖీలు



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని రామచం ద్రపురం, కొత్తపేట, బయ్యారంలో జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, మండల వ్యవసాయ అధికారి బి. రాంజీ శుక్రవారం విత్తన షాపుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. మండలంలోని సనా ట్రేడర్స్, శ్రీరామ ఫెర్టిలైజర్స్ సీడ్స్, సాయిబాబా ట్రేడర్స్, లక్ష్మీ ఫెర్టిలైజర్ ఫెస్ట్రిడ్స్, సీడ్స్ సొసైటీలో స్టాగ్ రిజిస్టర్, ఇన్వైబిల్స్, సీడ్ గోదాములు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్ ,జియో టి మరియు రైతు వారి 12 కాలమ్స్ ప్రొఫార్మా తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు. ఎరువుల ఈపాస్ మెషిన్లను కూడా తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమతి లేని విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టరే ఎఈఓ అఖిల్ కుమార్, కొత్తపేట క్లస్టర్ ఏఈఓ కే. పూజిత తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో అడ్మిషన్‌లు ప్రారంభం

నవతెలంగాణ-గార్ల

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందిస్తున్న గ్రూపులు ఎంపిసి, బైపిసి,సిఇసి, హెచ్ ఇసి తెలుగు,ఆంగ్ల మీడియంలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని వసతులు కలిగిన ప్రభుత్వ కళాశాలలోనే చేరాలని కళాశాలలో సైన్స్ విద్యార్థులు గడచిన విద్యా సంవత్సరాలలో ఇంజ నీరింగ్, అగ్రికల్చర్ విభాగాలలో మంచి సీట్లు సాధించారని తెలిపారు. వీటితో పాటు ఉచిత అడ్మిషన్,ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ,అనుభవం కలిగిన అధ్యాపకులు,అన్ని సౌకర్యాలు కలిగిన సైన్స్ ల్యాబ్స్,అర్హులైన ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్ షిప్ సౌకర్యం ఉందని తెలిపారు.విశాలమైన క్రీడా మైదానం,సైన్స్ విద్యార్థులకు ఐఐటి/జేఈఈ,నీట్, ఎంసెట్ స్థాయిలో విద్యా బోధనతో పాటు లైబ్రరీ- రీడింగ్ రూమ్, బస్సు పాస్ సౌకర్యం,జాతీయ సేవా పథకం పర్యావరణ చైతన్యం తదితర సౌకర్యాలు ఉన్నట్లు చెప్పారు.

సీఆర్‌టీ దేవేందర్ మృతి తీరనిలోటు

నవతెలంగాణ-గూడూరు

సీఆర్‌టీ ఉపాధ్యాయుడు దేవేందర్ మృతి తీరనిలోటు అని సీఆర్‌పీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ సోమేశ్వర్ అన్నారు. గూడూరు మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల సీఆర్‌టీ చుంచ దేవేందర్ పాఠశాల విధులకు వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. గత 13 సంవత్సరాల నుండి మారుమూల గిరిజన ప్రాంతాలలో పని చేస్తూ,గత 4 సంవత్సరాల నుండి ములుగు జిల్లాలోని రాయిని గూడెం ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు .ఇక్కడి నుండి సుమారుగా 90 మైళ్ళ దూరం కు వెళ్లి విధులకు వెళ్ళవలసిన పరిస్థితి సకాలంలో పాఠశాలలో వేల్లెందుకు బయలు దేరిన సమయంలో మృతి చెందడం జరిగిందన్నారు. మృతుడికి భార్య చిన్నపిల్లలు ఉన్నారని వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దేవేందర్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రే స్షియ,వారి భార్యకి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా సిఆర్టి నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

